జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 270 విశాఖపట్నం సోమవారం 29 మే 2023 8 పేజీలు వెల : 5.00



కొత్త పార్లమెంట్ భవన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోడీ

# కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభం

- జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ
- స్పీకర్ కుర్చీ వద్ద సెంగోల్ ప్రతిష్ఠాపన
- సెంగోల్ కు ప్రధాని సాష్టాంగ నమస్కారం
- భవనం నిర్మించిన కార్మికులకు సన్మానం
- ప్రారంభ సభలో పాల్గొన్న ప్రధాని, స్పీకర్, కేంద్ర మంత్రులు, పలువురు సీఎంలు

ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన పార్లమెంటు నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. ముందుగా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాతో కలిసి పార్లమెంటులోని మహాత్మాగాంధీ విగ్రహానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ నివాళులు అర్పించారు. అనంతరం నూతన పార్లమెంటు భవనం వద్దకు చేరుకున్న ప్రధానికి శృంగేరీ పీఠాధిపతులు కలశంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత అప్పటికే రాజదండానికి (సెంగోల్)కు పూజలు నిర్వహించగా మోడీ దానికి సాష్టాంగ ప్రమాణం చేశారు. అనంతరం అధీనం మఠాధిపతులు దానిని ప్రధానికి అందజేశారు. రాజదండాన్ని తీసుకెళ్లి లోక్‌సభలోని స్పీకర్ కుర్చీ వద్ద ప్రతిష్ఠించారు మోడీ.. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మఠాధిపతుల నుంచి ఆశీర్వాదాలు అందుకున్నారు. అంతకుముందు జరిగిన సర్వమత ప్రార్థనల్లో స్పీకర్ ఓం బిర్లా, కేబినెట్ మంత్రులతో కలిసి మోడీ పాల్గొన్నారు. అనంతరం పార్లమెంటు భవన నిర్మాణంలో పాలు పంచుకున్న కార్మికులను మోడీ సన్మానించారు. అనంతరం పార్లమెంట్ భవన్ లోని వివిధ విభాగాలను మోడీ స్పీకర్, తన క్యాబినేట్ సహచరులతో కలిసి పరిశీలించారు.

# 'భవిష్యత్‌కు గ్యారంటీ' పేరుతో టీడీపీ మేనిఫెస్టో

## ఆడబిడ్డలకు నెలకు రూ.1500..
## ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు: చంద్రబాబు
## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవం



రాజమండ్రి: " మహిళల కోసం మహాశక్తి కార్యక్రమం. 18 - 59 ఏళ్ల మహిళలకు ఆడబిడ్డ నిధి. ఆడబిడ్డలకు నెలకు రూ.1500 ఖాతాల్లో వేస్తాం. ఇంట్లో ప్రతి మహిళకు పథకం వర్తింపు. 'తల్లికి వందనం' కింద ప్రతి బిడ్డ తల్లికి ఏటా రూ.15 వేలు. ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు. జిల్లా పరిధిలో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. ఇంటికే పరిమితమైన ఆడబిడ్డల ఆదాయం కల్పించే బాధ్యత నాది" అని చంద్రబాబు మేనిఫెస్టో ప్రకటించారు.

**నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతి**

" యువగళం నిధి కింద నిరుద్యోగులకు నెలకు రూ.3000 భృతి. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం. ఇంటింటికి మంచినీరు పథకం కింద ఉచితంగా నల్లా కనెక్షన్. 'బీసీలకు రక్షణ' చట్టం తెచ్చి అండగా నిలుస్తాం. పూర్ టూ రిచ్' పథకం కింద పేదలను సంపన్నులను చేస్తాం" అని మేనిఫెస్టోని చంద్రబాబు వివరించారు. (మిగతా 5లో..)

## మూడు పంచాయతీలకు జాతీయ అవార్డు.. ఈనెల 5న ఢిల్లీలో ప్రదానం




అమరావతి, : నేషనల్ ఎన్విరాన్‌మెంట్ డే సందర్భంగా రాష్ట్రంలోని కొన్ని పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. ప్రతి ఏటా జూన్ 5వ తేదీన జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రధానం చేయడం ఆనవాయితీ. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా 100 పంచాయతీలను ఎంపిచేయగా రాష్ట్రంలోని మూడు పంచాయతీలకు ఈ అరుదైన గౌరవం దక్కింది. అందులో తూర్పు గోదావరి జిల్లాలోని బిల్లనందూరు, విజయనగరం జిల్లాలోని జోగింపేట, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కడలూరు పంచాయతీలు ఈ జాతీయ పురస్కారానికి కేంద్రం ఎంపిక చేసింది. దేశ రాజధాని ఢిల్లిలో జూన్ 5 వ తేదీన జరగబోయే జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా పంచాయతీలకు ఈఅవార్డులను కేంద్రం ప్రధానం చేయనుంది.

## సీమలో కొత్త పొలిటికల్ సెగ..



పుంగనూరు: రామచంద్రయాదవ్ పారిశ్రామికవేత్త గతంలో రాజకీయాల్లో చురుగ్గానే ఉన్నా.. ప్రస్తుతం ఏ పార్టీలోనూ లేరు. 2019 ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యాక సైలెన్స్ మోడ్‌లోకి వెళ్లారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. పుంగనూరు ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి, వైసీపీ సర్కార్‌లో కీలక నాయకుడు. సీఎం జగన్ కుటుంబానికి దగ్గరి వ్యక్తి. ఇప్పుడు వీళ్లిద్దరి మధ్య పుంగనూరులో నువ్వానేనా రేంజ్‌లో వార్ నడుస్తోంది. లేటెస్ట్‌గా ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రంలో వేల కోట్ల దోపిడీ జరుగుతోందంటూ ఎటాక్ షురూ చేశారు రామచంద్రయాదవ్. చిత్తూరు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్ని హెలికాప్టర్ బుక్ చేసుకుని మరీ ఏరియల్ సర్వే చేయడం జిల్లాలో హాట్ టాపిక్కైంది. క్షేత్రస్థాయి పర్యటనకు వెళితే పోలీసులు అడ్డుకున్నారని అందుకే ఇలా ఏరియల్ సర్వే చేస్తున్నానని చెబుతూ పెద్దిరెడ్డి టార్గెట్‌గా వీడియోలు రిలీజ్ చేశారు. గతంలో పుంగనూరులోని రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి జరిగింది. కర్రలు, రాళ్లతో తలుపులు, అద్దాలు బద్దలుకొట్టారు. ఈ దాడి వెనుక మంత్రి పెద్దిరెడ్డి ప్రమేయముందనేది అనుమానం. ఆ సమయంలో తనకున్న పరిచయాలతో ఏకంగా అమిత్ షాను కలిసి.. వై+ భద్రత తెచ్చుకున్నారు. అప్పటినుమంచి వీళ్లిద్దరి మధ్య పుంగనూరులో పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది.

## ప్రారంభోత్సవాన్ని మోదీ పట్టాభిషేకంలా భావిస్తున్నారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవాన్ని ప్రధాని మోదీ పట్టాభిషేకంలా భావిస్తున్నారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. పార్లమెంటు అంటే ప్రజావాణి అని అభివర్ణించారు. నూతన పార్లమెంటు భవాన్ని ప్రధానమంత్రి శనివారంనాడు ప్రారంభించిన కొద్ది సేపటికే రాహుల్ ఈమేరకు ఒక ట్వీట్ చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించిన ప్రధాన మంత్రి కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడానికి ముందు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి 'గణపతి హెూమం' నిర్వహించారు. తమిళనాడు మఠాధిపతుల ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పార్లమెంటు భవంతిలోని లోక్‌సభ స్పీకర్ కుర్చీ సమీపంలో రాజదండాన్ని ప్రతిష్ఠించారు. (మిగతా 5లో..)



జై భీమ్
మీరెంతో మీకంత - మేమెంతో మాకంత
రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన
ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు
అందువల్ల
అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే...
అంబేద్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన
రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా
విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల
తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న
1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు
మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com
వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?
శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## చల్లని మజ్జిగ, మంచినీళ్లు, స్వీట్స్ పంపిణీ అభినందనీయం



చీరాల, మే 28, ప్రజాపాలన : చీరాల ప్రధాన కూడలి అయిన గడియార స్తంభం సెంటర్ సమీపంలో, వేసవికాలం ఎండల తీవ్రత సమ యంలో, మానవత సేవా సంస్థ వారు చల్లటి మంచినీళ్లు, మజ్జిగ అందజేయడం అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. స్థానిక గడి యారం స్తంభం సెంటర్లోని వీరరాఘువ స్వామి గుడి వద్ద మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో, మద్దాల హరిప్రసాద్, యం.ఎస్. వి.పరాంకుశ కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో, స్వీట్స్ చల్లటి మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ అధ్యక్షులు ఏ.నాగ వీరభద్రాచారి మాట్లాడుతూ, చలివేంద్రాన్ని వేసవి తీవ్రత ఉన్నంత కాలం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్య క్రమంలో మాన వతా సేవా సంస్థ అధ్యక్షులు ఏ.నాగ వీరభద్రాచారి, గౌరవ సలహా దారు కట్టా రాజ్ వినయ్ కుమార్, ఎస్.యలమందారెడ్డి, మున్నీరు జాన్, వెల్లంకి కృష్ణ మూర్తి, ఎ.రామారావు, యం. లక్ష్మీపతి, వూటుకూరి జగన్మో హన్ రావు తదితరులు పాల్గొ న్నారు.

## అంగరంగ వైభవంగా అహింస చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్




చీరాల, మే 28, ప్రజాపాలన : చీరాల మున్సిపాలిటీ పరిధిలో ఎన్ ఆర్ అండ్ పి యం హైస్కూల్ ఆవరణలో, దగ్గుబాటి అభిరామ్ నటిం చిన అహింస చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ అంగరంగ వైభవంగా, కనుల పండువగా జరిగింది.ప్రముఖ సినీ నిర్మాత మాజీ ఎంపి. స్వర్గీయ దగ్గు బాటి రామానాయుడు మనువడు, దగ్గుబాటి రానా సోదరుడు అభిరామ్ నటించిన అహింస చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమానికి, దగ్గు బాటి సురేష్ బాబు పిలుపు మేరకు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ లు హాజరయ్యారు.తొలుత ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇంచార్జి వెంకటేష్ లకు, స్వయంగా దగ్గుబాటి సురేష్ బాబు, దగ్గుబాటి రానా లు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్ డి ఓ సరోజినీ, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైసిపి నాయ కులు, సినీ ప్రముఖులు, అహింస సినిమా యూనిట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవాన్ని మోదీ పట్టాభిషేకంలా భావిస్తున్నారు: రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని 20కి పైగా విపక్ష పార్టీలు బహిష్కరించాయి. రాజ్యాంగాధినేతను పిలవకపోవడం అతిపెద్ద అతిపెద్ద అవమానమని, ప్రజాస్వామ్యంపై నేరుగా జరిపిన దాడి అని విపక్షాలు విమర్శించాయి.

**నియంత ధోరణి..**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మను పార్లమెంటు ప్రారంభోత్సవానికి దురంగా ఉంచడాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ మరో ట్వీట్‌లో విమర్శించారు. పార్లమెంటరీ విధివిధానాల వ్యవహారంలో నియంత ధోరణిలో వ్యవహరిస్తున్న ప్రధానమంత్రి, తిరిగి కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకుండా కాషాయదళాన్ని ఉసగొలుపుతున్నారని విమర్శించారు. పార్టీ ప్రధాన కాదర్శి కేసీ వేణుగోపాల్ మరో ట్వీట్‌లో కేంద్ర సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. ప్రారంభోత్సవ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మను దూరంగా పెట్టారని, రాజ్యాంగబద్ధ పదవులను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపించారు.

## బహుజనుల అభివృద్ధిని కాంక్షించే...

# ఏకైక ఛానల్ మాస్టర్ కీ...

### బహుజనుల గొంతుక మాస్టర్ కీ ఛానల్ ను నడిపించే బాధ్యత బహుజనులదే...

### మాస్టర్ కీ ఛానల్ కు యజమానులు, శ్రామికులు బహుజనులే...

## మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు..

## ప్రత్యేక అతిథిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గోపి కృష్ణ









హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): వాయిస్ ఆఫ్ ద వాయిస్ లెస్... అనే ఉద్దేశంతో మాస్టర్ కీ ఛానల్ ఆవిర్భవించిందని మాస్టర్ కీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కే శివ భాగ్యారావు తెలిపారు.బహుజన రాజ్యాధికార సాధన లక్ష్యంగా పార్స్ సమావేశం గుంటూరు లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన ఆవరణలో పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల.రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా భారత రత్న అంబేద్కర్ చిత్ర పటానికి పూలవూలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తదనంతరం డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రపంచానికి తెలియజేసేందుకు మాస్టర్ కీ ఛానల్ ను త్వరలో శాటిలైట్ ఛానల్ గా రూపాంతరం చెందనుందని పేర్కొన్నారు. అన్యాయం ఎక్కడ జరిగిన నిర్భయంగా ప్రపంచానికి చూపించి, అసమానతలు పోవాలని, ప్రతి ఒక్కరూ ఫోర్త్ ఎస్టేట్ ను కింగ్ లాగా చూడాలని







తన ఆలోచనగా అభిప్రాయం వ్యక్తం చేశారు.బహుజనులకి సొంతంగా ఒక టీవీ ఛానల్ ఉండాలని ఉద్దేశంతో మాస్టర్ కి ఛానల్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చానల్స్ అన్ని రెండు పార్టీలకు మాత్రమే ఉన్నాయని, బహుజనుల కంటూ ఒక టీవీ ఛానల్ ఉండాలని ఉద్దేశంతో మాస్టర్ కి చానెల్ ప్రారంభించడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ ఛానల్ ను శాటిలైట్ ఛానల్ గా మారుస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి బహుజనుడిని యజమానిని చేయాలనే ఉద్దేశంతో షేర్స్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. తద్వారా వారు పెట్టే పెట్టుబడి రెట్టింపు అవ్వడంతో పాటు సంఘంలో పేరు ప్రతిష్టలు సంపాదించుకోవచ్చు అని వెల్లడించారు. ...ఈ సమావేశానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ ఆడిటర్ గోపీకృష్ణ హాజరయ్యి ఎలక్ట్రనిక్ మీడియాలో కూడా షేర్లు కొనడం జరుగుచున్నది అని,జీ టి.వి,సూర్య టి.వి, జెమిని టి.వి,ల షేర్స్ నేడు మార్కెట్ లో వేల కొట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ జరుగుచున్న విషయాన్ని ఉదాహరణగా తెలియపరచి, మాస్టర్ కీ టీ.వి.షేర్స్ తీసుకొనుట వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. షేర్ గురించి మంచి అవగాహన కలిగి0చిన ప్రముఖ చార్టర్ అకౌంట్ గోపి కృష్ణ ను ఘనంగా సన్మానించారు. ప్రపంచంలో మీడియాలో వికేంద్రీకరణ విధానాన్ని తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి శివ భాగ్య రావు అని కొనియాడారు. కార్యక్రమంలో విప్పర్ల.విజయ భాస్కర్, పార్స్ గుంటూరుఇంఛార్జి రామిసెట్టీ.బాలు,సి ఎస్. రావు,బి.శ్రీనివాసరావు,ప్రభాకర్,బ్రహ్మయ్య,బి.ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి బీజేపీ అభివృద్ధి సంక్షేమ పథకాలు



గోకవరం, ప్రజా పాలన మే 28: బీజేపీ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి వెళ్ళి బీజేపీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని బీజేపీ మండల సమావేశంలో తీర్మానం చేసినట్లు నాయకులు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన గోకవరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం బీజేపీ నాయకులు పలు తీర్మానాలను ఆమోదించారు. బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల వెంకన్నబాబు ఆధ్వర్యంలో 9వసంతాలు పూర్తి చేసుకున్న బీజేపీ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. మండల బీజేపీ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, మాజీ ఎమ్మెల్యే కె. వి.వి. సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు, ప్రోగ్రామ్ ఇంఛార్జి కామినేని జయ శ్రీ తదితరులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 9సంవత్సరాలు పూర్తి చేసుకుని భారతదేశం మరింత అభివృద్ధి సాధించి అగ్రగామిగా నిలిచిందన్నారు.

# నూతనంగా ముద్రించే కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలి

## ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 28 (ప్రజా పాలన ప్రతినిధి): భారతదేశంలో నూతనంగా ముద్రించే కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం నరసరావుపేటలోని తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్వ రవి మాట్లాడుతూ 2000 నోటును రద్దును స్వాగతించిన ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి గారు ఆదే విధంగా నూతనంగా ముద్రించే ప్రతి ఇండియన్ కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్ర పటాన్ని ముద్రిం చాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలని కాల్వ రవి డిమాండ్ చేశారు.భారత ప్రదాని నరేంద్ర మోడీ 2000 రూపాయిల నోటు రద్దు పై తీసుకున్న నిర్ణయన్ని ఆంధ్ర ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ నుంచి మేము స్వాగతిస్తున్నం ఎందుకంటే 2000 నోటు రద్దు విషయంలో మేము ఎందుకు స్వాగతిస్తున్నాం అంటే ఆ నోట్లు పై అంబేద్కర్ బొమ్మ లేదు కాబట్టి మా మొదటి నుంచి మా డిమాండ్ నూతనంగా ముద్రించే కరెన్సీ పై అంబేద్కర్ ఫోటోని ముద్రించాలనే ఒక డిమాండ్ పై మేము గత 12సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నాం అదేవిధంగా ఈప్పుడు ఉన్న 2000 నోటు పై అంబేద్కర్ ఫోటో లేదు కాబట్టి ఇది రద్దు చేయడం అనేది మేము కూడా చాలా సంతోషంగా భావిస్తున్నాం నూతనంగా ముద్రించే కరెన్సీ పై కర్చితంగా అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని ప్రధాన మంత్రి మోడీ ని కూడా మేము కోరతా ఉన్నాం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశం పై ఒత్తిడి తీసుకురావాలని మేము కోరుతున్నాం.ముఖ్యంగా బ్లాక్ మనీ బైటికి తేసే కార్యక్రమం మోడీ చేపట్టాలి. గతంలో 1000రూపాయిలు 500 రూపాయిలు నోట్లను రద్దు చేశారు రద్దు చెయ్యడానికి ముఖ్య కారణం బ్లాక్ మనీ బైటికి తెయ్యడం అని ఆ రోజు మోడీ చెప్పడం జరిగింది కానీ బ్లాక్ మనీ అనేది బైటికి తియ్యడం ఎక్కడ జరగలేదు మరల బ్లాక్ మనీ 2000నోట్లు రూపంలో కోటాను కోట్లు దాచుకోవడం అనేది మన అందరికీ తెలిసిన విషయం కాబట్టి ఈ నోట్లు రద్దు వల్ల కర్చితంగ బ్లాక్ మనీ బైటికి తెస్తారని ఆశ భావం వ్యక్తం చేస్తున్నాం ముఖ్యంగా ఈ నోట్లు రద్దు చెయ్యడం వల్ల అంబేద్కర్ ఫోటోని ముద్రించే అవకాశం వస్తుంది కాబట్టి కొత్తగా వచ్చే ప్రతి కరెన్సీ నోటు పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ విషయం పై ఈ రాష్ట్రంలో దేశంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా స్పందించాలి అలాగే ప్రతి అంబేద్కర్ అభిమానులు వారసులు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా స్పందించాలని కాల్వ రవి పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయ బదిలీలలో అర్హుడైన ఏ ఉపాధ్యాయులకి అన్యాయం జరగకూడదు: ఎస్ టి యు నాయకులు



మచిలీపట్నం టౌన్ మే 28 ప్రజా పాలన: 2023 కృష్ణా జిల్లాలో జరుగుతున్నటువంటి ఉద్యోగుల బదిలీలు పకడ్బందీగా చేయాలని ఎస్ టి యు నాయకులు డీఈవో తాహేర సుల్తాన్ నాకు వినతి పత్రం అందజేశారు. బదిలీల్లో స్పౌజ్ , ప్రొఫెషనల్ క్యాటగిరి దుర్వినియోగం అవుతోందని, చాలామంది ఉపాధ్యాయులు , ఎనిమిది సంవత్సరాలు పూర్తి కాకుండానే ప్రొఫెషనల్ కేటగిరీలో సరైన పత్రాలు లేకుండా ఎంఈఓ, వెరిఫికేషన్ టీమ్ లకు డబ్బులు మేనేజ్ చేస్తూ అధికార పాయింట్లు పొందుతున్నారు. దీనితో అర్హులైన ఉపాధ్యాయులు అందరూ నష్టపోతున్నారని, కావున వెరిఫికేషన్ పద్ధతిని పకడ్బందీగా నిర్వహించాలని , ఈ కౌన్సిలింగ్ సక్రమంగా నిర్వహించి అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం జరిగినట్లుగా చూడాలని ఎస్టియు నాయకులు శనివారం డీఈవో తాహెరా సుల్తానా కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు కొమ్ము ప్రసాద్, ఎన్ వి ఎస్ ఎన్ ప్రసాద్, కృష్ణా జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ కొణతం మాధవరావు మరియు ఇతర ఎస్ టి యు నాయకులు పాల్గొన్నారు.

## మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నరసరావుపేట ట్రాక్టర్



పల్నాడు జిల్లా నరసరావుపేట మే 28 ( ప్రజా పాలన ప్రతినిధి): రాజమహేంద్రవరంలో జరిగే మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీడీపీ కార్యకర్తలు వాహనాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసుకుని రాజమహేంద్రవరం చేరుకున్నారు.నరసరావుపేటకు చెందిన ట్రాక్టర్ మహానాడులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాష్ట్ర టీడీపీ నాయకులు,కార్యకర్తలు ట్రాక్టర్ ను సందర్శించి ట్రాక్టర్ ఎక్కడి నుంచి వచ్చిందని ఆరా తీశారు.నరసరావుపేట నుంచి వచ్చిందని తెలుసుకుని,ట్రాక్టర్ పంపిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబును అభినందించారు.వినూత్న రీతిలో సుదూర ప్రాంతం నుంచి ఎలా తీసుకువచ్చారని ఆశ్చర్యానికి లోనయ్యారు.డా.చదలవాడ అరవింద బాబుకు పార్టీ పట్ల,పార్టీ సిద్ధాంతాల పట్ల ఉన్న అంకితభావమే ట్రాక్టర్ ను ఈ విధంగా ముస్తాబు చేసి ఉంటుందని ప్రశంసించారు.ప్రత్యేక ఆకర్షణ కలిగిన ట్రాక్టర్ పై మాజీ మంత్రి కే.ఎస్ జవహర్,మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుని కుమారుడు,రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు చింతకాయల విజయ్,మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కుమాడు అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టాభి ట్రాక్టర్ ఎక్కి సెల్ఫీలు తీసుకున్నారు.

## ఈ నెల 30న జిల్లా స్థాయి వై.యస్.ఆర్ రైతు భరోసా

గోకవరం ప్రజా పాలన మే 28: వై.యస్.ఆర్ రైతు భరోసా 2023-24 జిల్లా స్థాయి కార్యక్రమం ఈ నెల 30వ తేదీన మండల కేంద్రమైన కోరుకొండ లో నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. 30వ తేదీన వై.యస్.ఆర్ రైతు భరోసా 2023-24 ప్రారంభోత్సవ కార్యక్రమమును తూర్పు గోదావరి జిల్లా తరపున కోరుకొండ మండల కేంద్రంలోని స్థానిక ఆదిత్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి లో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి , ఇతర జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని తెలిపారు. రైతులు, రైతు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఈ కార్యక్రమమునకు హాజరవ్వల్సిందిగా కోరుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు కోరారు.

## లింక్ డాక్యుమెంట్ పోయింది

పల్నాడు జిల్లా ,గురజాల మండలం గురజాల గ్రామానికి చెందిన పురం అనంతరాములు w/o చెన్నయ్య అను వారు తమ కోడలు అయినటువంటి పురం రమణ w /o బ్రహ్మయ్య వారికీ డాక్యుమెంట్ నె. 7009/2021 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా గిఫ్ట్ గా ఇచ్చి వున్నారు ఈ డాక్యుమెంట్ కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ నె. 4589/2020 పోయింది. నా క్లైంట్ అయిన పురం రమణ w/o బ్రహ్మయ్య గురజాల లో ని బ్యాంకు సెంటర్ లో 12/12/2021 న ఫోటో స్టార్ట్ చేయించడానికి పోవుచుండగా ఒరిజినల్ డాక్యుమెంట్ జారీ పోయినవి కావున సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల మాకు తెలియజేయగలరు వీలు అయితే అందించగలరు.( ఆ డాక్యుమెంట్ను ఎవరైనా చట్ట విరుద్ధంగా ఉపయోగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.)

**దాసరి చిరంజీవి శరత్ బాబు . అడ్వకేట్.**
**గురజాల . సెల్ నెంబర్.9885084234**

## పార్టీ పటిష్ఠతకు 5 లక్షల రూపాయల విరాళంగా ఇచ్చిన వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 28: తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నందు అత్యంత వైభవంగా జరుగుతున్న పసుపు పండుగ మహానాడు కార్యక్రమంలో పాల్గొని పార్టీ పటిష్ఠతకు 5 లక్షల రూపాయల విరాళంగా అందజేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ని ప్రత్యేక విందుకు ఆహ్వానించి అభినందించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు .ఆ విందు సమావేశంలో పాల్గొని మరొకసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేసిన నరేంద్ర వర్మ. బాపట్లలో అత్యధిక మెజార్టీతో గెలిచేందుకు ప్రజలందరూ కృషి చేస్తున్నారని బాపట్లలో విజయభేరి మోగిస్తానని వేగసేన నరేంద్ర వర్మ తెలియజేయడం జరిగింది.

## డోకిపర్రు గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



గుడ్లవల్లేరు, ప్రజాపాలన ప్రతినిధి. మండలం లోని డోకిపర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని కొంతమంది వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్చార్జ్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ పై అసంతృప్తితో తమ పార్టీలోకి చేరిన కార్యకర్తలందరినీ హృదయపూర్వకంగా ఆహ్వానించారు. అలాగే నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలు ఈ గ్రామంలో ఘనంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో మొట్టమొదటిసారిగా రాజకీయాల్లో వెనకబడిన తరగతుల వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అలాగే బీసీలను ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టిన ఘనత నందమూరి తారక రామారావు మరియు నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఆయన కొని ఆడారు. అటువంటి నాయకుడైన నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు డోకిపర్రు గ్రామంలో నిర్వహించడం అలాగే అనేకమంది కార్యకర్తలు పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తెలుగువాడి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింప చేసిన నందమూరి తారకరామారావు ఆశయసాధనకి అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ నియోజకవర్గం లో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దీనికోసం నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల అభిమానాన్ని చురుకున్నానని, రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తానని తెలిపారు. గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో చేరిన కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యకర్తలు అందరూ రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి మరియు అంకాలమ్మ తల్లి 10 వార్షికోత్సవ తిరణాల మహోత్సవములు

కారంపూడి..మే28...ప్రజాపాలన... ప్రతినిధి... మండలం బ్రహ్మనాయుడు కాలనీలో వేల్ చేసి ఉన్న గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి మరియు అంకాలమ్మ తల్లి 10 వార్షికోత్సవ తిరణాల మహోత్సవములకు అంగరంగ వైభవంగా 29- 5 -2023 సోమవారం నుండి 31 - 5- 2023 బుధవారం వరకు జరుగుతాయని కమిటీ వారు తెలిపారు పూజారి ఇళ్ల పోతురాజు స్వామి మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 4 57 నిమిషాలకు గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి మరియు అంకమ్మ తల్లి10 వార్షికోత్సవం అఖండ దీపోత్సవం జరుగుతుందని మంగళవారం ఉదయం 11 గంటలకు గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్నదానం కోలాటం మరియు నాటకం కార్యక్రమాలు బుధవారం ఉదయం ఏడు గంటలకు అంకమ్మ తల్లికి జలబిందలతో అభిషేకం సాయంత్రం 6 గంటలకు రథోత్సవం జరుగుతుందని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాల తీర్థ ప్రసాదలను స్వీకరించవలసిందిగా పూజారి అన్నారు ఈ కార్యక్రమం గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు సహకారంతో నిర్వహించబడుతుందని తెలియజేశారు.




# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్న నాయకుడు జగన్

### ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు, ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం..
### నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి






పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 28 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దాసరిపాలెం నుండి విప్పర్ల డొంక రోడ్డు ఓగేరు వాగు మీదగా బ్రిడ్జి నిర్మాణం కొరకు 20 లక్షలు రూపాయలు మంజూరు చేసి ప్రారంభించారు.. మరిచెట్టుపాలెం గ్రామం ఎస్సీ, ఎస్టీ కాలనీలో సి.సి రోడ్లు నిర్మాణం కొరకు 50 లక్షలు రూపాయలు మంజూరు చేసి ప్రారంభించారు..బిటీటీడీ ద్వారా రామాలయం గుడి నిర్మాణం కొరకు 6.5 లక్షలు రూపాయలు మంజూరు..నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం 2.20 కోట్ల రూపాయలతో ప్రారంభించారు.. సంక్షేమ పథకాల ద్వారా 17.62 కోట్ల రూపాయలు. రొంపిచర్ల మండలం విప్పర్లరెడ్డిపాలెం గ్రామంలో గడపబిగడపకు మనబిప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు సంక్షేమ పథకాలు ద్వారా 27,48,78,979 కోట్ల రూపాయలుతో అభివృద్ధి అన్నారు. సంక్షేమం..అభివృద్ధి రెండూ కళ్ళుగా జగన్ పాలన, ప్రజా సమస్యల పరిష్కారానికే గడప-గడపకు-మన-ప్రభుత్వం..అని తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను ప్రజలు నమ్మరని ఘాటుగా సమాధానం తెలిపారు రాజకీయాలు చేయటం చేతగాని వారు కూడా రాజకీయాల గురించి మాట్లాడుతున్నారని అన్నారు ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారని అన్నారు రొంపిచర్ల మండలంలో కోట్ల రూపాయ తో సంక్షేమ పథకాలను అందించామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నత అధికారులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు ఎంపీపీ, జడ్పిటిసి, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి ఎన్టీఆర్

### జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట మే 28: విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు గారి 100వ జయంతి సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోనూ కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాజమహేంద్రవరం వేమగిరి వద్ద జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గ నుంచి వేలాదిగా తరలి వెళ్తున్న కార్యకర్తలకు నాయకులకు 16 వేల బిర్యానీ ప్యాకెట్స్ తయారు చేస్తున్నారు. బిర్యానీ ప్యాకింగ్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి ఎన్టీఆర్ అని ఆయన రాజకీయ పార్టీ స్థాపించటం తోనే పేదవాడికి సంక్షేమానికి నాంది పలికిన వ్యక్తి అని ఆయన శతజయంతి ఉత్సవాల్లో భాగంగా జగ్గంపేటలో కాంస్య విగ్రహం ఎన్టీఆర్ స్మారక మందిరం నిర్మించడమే కాకుండా ప్రతి సోమవారం అన్నదానం కూడా చేయడం జరుగుతుందన్నారు. జ్యోతుల నవీన్, జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ పిఏ ప్రసాద్ జన్మదిన వేడుకల్లో కూడా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, సుంకవిల్లి రాజు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, కురుమళ్ళ నాగేశ్వరరావు, వైభోగుల కొండబాబు యాదవ్, ఉంగరాల గణేష్, ఎస్. బాబు, సాంబతుల చంద్రశేఖర్, వైభోగుల శ్రీనివాస్ యాదవ్, దేగల సత్తిబాబు, కొత్త నాగ పండు, పుర్రె వీరబాబు, సాంబత్తుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పార్లమెంట్ భవనం భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని అద్భుతంగా తీర్చిదిద్దారు: మచిలీపట్నం ఎంపీ బాలశౌరి



మచిలీపట్నం మే 28 ప్రజాపాలన : కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనం అద్భుతంగా ఉందని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గాల పునర్విభజన జరిగి పార్లమెంట్ సీట్లు పెరిగిన కొత్త సభ్యుల రాకకు అనుగుణంగా తీర్చిదిద్దిన తీరును కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ మంచి దృక్పథం కలిగిన నేత అని, ప్రజా పరిపాలనను సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజలకు తీసుకువెళ్లడంలో గొప్ప మనిషి అని తెలిపారు. విశాలమైన భవనం, దేశ ప్రగతి ఉట్టిపడేలా పార్లమెంట్ భవనం నిర్మించిన తీరు భేష్ అని సందేశాన్ని మీడియాకు తెలిపారు. మిగిలిన రాజ్యసభ సభ్యులతో కలసి ఉన్న వీడియోలను సోషల్ మాధ్యమాల ద్వారా మీడియాకు తెలియజేశారు.

## భూ సమస్యను పరిష్కరించడంలో ఎంపీటీసీ తాండ సాంబశివరావుని ఇరు వర్గాల వారు అభినందించారు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మే 28: సంతోషాన్నిబాధ్యత గల ప్రజా ప్రతినిధి గా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సహాయం చేయటం లోనూ, ప్రజలను చైతన్య పరచటం లోనూ మరియు ప్రజల సమస్యలు తీర్చడం లోనూ ఎప్పుడూ ముందుండే నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు, తాజాగా నల్లమోతు వారి పాలెం గ్రామం లో చిరకాలంగా ఉన్న భూ తగాదాలను సైతం చాకచక్యంగా పరిష్కరించి ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామంలో మన్నెం శివ నాగేశ్వర రావు కుటుంబానికి మరియు ఎమినేని అచ్చయ్య కుటుంబానికి ఎంతో కాలంగా ఉన్న సరిహద్దు భూ సమస్యను పరిష్కరించటం తో ఇరు వర్గాల వారు సంతోషాన్ని వ్యక్త పరిచారు. బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు విద్యావంతుడు అవ్వడమే కాకుండా మిలిటరీ క్రమ శిక్షణ కూడా కలిగి ఉండటం వలన గ్రామంలోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారాల గురించి ప్రజలకు వివరించి, ప్రజలను మెప్పించి, ఒప్పించి పరిష్కరిస్తారు అనటంలో సందేహం లేదు అనేదే గ్రామంలోని ప్రజల మనోభవన. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించిన ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాను అని, గ్రామ అభివృద్ధిలో ను గ్రామంలోని ప్రజల సమస్యలు తీర్చడం లోనూ ఏమాత్రం వెనుకంజ వేసే ప్రసక్తే లేదు అని తెలియ జేశారు. తనతో పాటు సమస్యను పరిష్కరించటానికి వచ్చిన గ్రామ పెద్దలు శంకర్ గౌడ్, ఏమినెని ఆంజనేయులు, సురగాని సివముత్యం, వెంకటేశ్వర్లు, కారుమురి సుబ్బారావు, తిరుపతి రావు, బాబురావు మొదలగు వారికి ధన్యవాదాలు తెలియ జేశారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


సోమవారం 29, మే 2023

# మానవత్వమే రామన్న భావజాలం

రాజకీయాల్లోకి వచ్చేందుకు ధనబలం, సామాజిక హెూదా ప్రాతిపదిక కాదని, డబ్బుతో సంబంధం లేకుండా రాజకీయం సాధ్యమేనని నిరూపించిన ఉదాత్త నాయకుడు నందమూరి తారక రామారావు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు తన ప్రథమ కర్తవ్యంగా భావించిన ప్రజా పాలకుడు ఎన్టీఆర్. ఇప్పటికే కమ్యూనిజం, క్యాపిటలిజం, సోషలిజమ్ ఉన్నాయి కదా! మీరు పెట్టే కొత్త పార్టీ తెలుగుదేశం ఇజం ఏమిటి?' అంటూ ఎన్టీఆర్‌ను ఓ పాత్రికేయుడు ప్రశ్నించారు. సినీ ప్రపంచాన్ని రారాజులా ఏలిన రామారావు అప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. ఆ స్థితిలో ఈ ప్రశ్నకు మరెవరైనా అయితే ఏం సమాధానం చెప్పేవారో తెలీదు కానీ... ఆయన మాత్రం తన గుండెల్లోంచి సమాధానం చెప్పారు. 'బ్రదర్...ఏ ఇజం అయినా పనిచేయాల్సింది మనిషి కోసమే. ప్రజల కోసమే. అందుకే నా ఇజం హ్యూమనిజం' అని చెప్పిన ఉదాత్త నాయకుడు ఎన్టీఆర్. ప్రజలకు చిత్తశుద్ధితో మనసా, వాచా, కర్మణా ప్రయోజనం చేకూర్చాలన్న మనిషి గుండెల్లోంచి వచ్చిన మాట అది. అలా మొదలైన ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానం తొమ్మిదినెలల్లోనే అధికార పీఠానికి చేరుకుంది. ఆ తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను సుడిగాలిలా చుట్టేసి... ప్రతీ పేదోడి హృదయంలోకి తొంగిచూసిన మనసున్న మనిషి ఎన్టీఆర్. అతి స్వల్ప కాలంలో అత్యంత భారీ విజయంతో ముఖ్యమంత్రి అయిన రామారావు ప్రజల పక్షానే నిలబడ్డారు. అంతేకాదు... మొత్తం రాజకీయాన్నే తిరగరాశారు. రాజకీయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లారు. పైసా లేనివాళ్లు కూడా ఎమ్మెల్యే అయ్యేలా చేసిన ఆకర్షణీయత ఆయనది. రాజకీయాల్లోకి వచ్చేందుకు డబ్బు, హెూదా ప్రాతిపదిక కాదు... డబ్బుతో సంబంధం లేకుండా రాజకీయం సాధ్యమేనని నిరూపించిన వ్యక్తి. అధికారంలోకి వచ్చాక, ప్రజలకు ఇచ్చిన హామీలను ఏనాడూ మర్చిపోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల అమలు తన ప్రథమ కర్తవ్యంగా ఆయన భావించారు. 1983లో ఎన్టీఆర్ శ్రీకారం చుట్టిన అనేక పథకాలు అమలయిన తీరును లోతుగా విశ్లేషిస్తే వాటి విశిష్టత, వర్తమాన ప్రాసంగికత స్పష్టమవుతుంది. కిలో రెండు రూపాయల బియ్యం పథకం ఆయన హృదయంలోంచి వచ్చింది. పేద, మధ్యతరగతి ప్రజలకు కిలో రెండు రూపాయలకు బియ్యం ఇచ్చే పథకంతో ప్రతి ఇంటికీ ఆహారభద్రత కల్పించారు. నెలనెలా అత్యంత తక్కువ డబ్బుతో ఒక్కో కుటుంబానికి సుమారు 25కిలోల బియ్యం అందేవి. ఆహారం గురించి ఏ పేద కుటుంబమూ ఆందోళన చెందాల్సిన అవసరం ఉండేది కాదు. ఎన్టీఆర్ ఆనాడు కల్పించిన ఆహార భద్రతనే ఆ తర్వాతి కాలంలో అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశాల్లో, ఐక్యరాజ్యసమితి సదస్సుల్లో చర్చించారు. ఆ రోజుల్లో పేదోళ్లకు గృహనిర్మాణం ఉన్నా శ్లాబ్ వేసి పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చే పద్ధతి లేదు. పేదోడికి చేసే సాయాన్ని గౌరవపూర్వకంగా చేయాలి ఆ సాయాన్ని పక్కాగా చేయాలి అన్న ఉద్దేశంతో పక్కా ఇళ్ల నిర్మాణానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. ఇక కట్టుకునేందుకు బట్ట. ఈ విషయంలోను ఆయన అమోఘమైన ఆలోచన చేశారు. ఇటు చేనేత వర్గానికి సాయం చేయడం, అటు పేద, మధ్యతరగతి ప్రజలకు బట్టలు అందించేందుకు వీలుగా జనతా వస్త్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు. సగం ధరలకే మహిళలకు చీర, మగవాళ్లకు పంచె, ధోవతి ఇచ్చే పథకం ప్రారంభించారు. పేదలకు సాయం చేయడం కోసం ఎన్టీఆర్ చేపట్టిన ఆ పథకాలే కూడు-గూడు-గుడ్డ పథకాలుగా ప్రసిద్ధి చెందాయి. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను అప్పటివరకూ పట్టించుకున్న నాయకుడే లేడు. జీవితాంతం కష్టపడి, చమటోడ్చి చరమాంకంలో ఆర్థిక కష్టాల్లో బతుకులీడుస్తున్న వారికి ఒక భరోసా కల్పించాలన్న ఎన్టీఆర్ నిర్ణయమే నెలనెలా పింఛన్లకు శ్రీకారం చుట్టింది. అప్పట్లోనే ఆయన రోజుకు రూపాయి చొప్పున నెలకు రూ.30 పింఛన్‌గా అందించే కార్యక్రమం ప్రారంభించారు. రోజుకు రూపాయంటే ఇప్పుడు వంద రూపాయలే. అంటే 30రూపాయలు నెలకు రూ.మూడు వేలు. ప్రభుత్వాలకు పెద్దగా అప్పుల్లేని ఆ రోజుల్లోనే ఆయన ప్రారంభించిన పింఛను పథకం... ఈరోజు ఇన్ని అప్పుల్లో కూడా నాటి విలువతో సమానమైన మూడువేల రూపాయలు ఇచ్చేందుకు ప్రభుత్వాలు నానా జిమ్మిక్కులు చేస్తున్న పరిస్థితి! ఇంకా దాదాపు 30రకాల పథకాలు, కార్యక్రమాలకు ఎన్టీఆరే శ్రీకారం చుట్టారు. పైపెచ్చు అవన్నీ అక్కడో ఇక్కడో కాపీ కొట్టినవి కావు. అసలు మనదేశంలోనే అప్పటి కాలానికి అమల్లో లేనివి. మానవత్వం అన్న కోణంలో ఆలోచించి, మానవత్వమే నా ఇజం అన్న ఎన్టీఆర్ మానస పుత్రికలు ఆ పథకాలు. సమాజంలోని బడుగు, బలహీనవర్గాలు, మహిళల అభ్యున్నతి గురించి నిరంతరం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. దేశంలోనే తొలిసారిగా బీసీలకు 20శాతం, మహిళలకు 9శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించారు. ఈ రిజర్వేషన్ల కల్పనతోనే బీసీ నాయకత్వం స్థానిక స్థాయిలో ఎదిగి... క్రమంగా రాష్ట్ర స్థాయికి, దేశ స్థాయికి చేరుకుంది. అంతేకాదు... ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను పెంచారు. ఎస్సీ రిజర్వేషన్లను 14 నుంచి 15 శాతం, ఎస్టీ రిజర్వేషన్లు నాలుగు నుంచి ఆరు శాతానికి పెంచారు. మహిళలకు దేశంలోనే తొలిసారిగా ఆస్తిహక్కు ఆయనే కల్పించారు. రైతులకు ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టిన రామారావు మరో అంశాన్ని కూడా నాడే ఆలోచించారు. కార్పొరేట్ సంస్థలకు ఎప్పటికప్పుడు రుణాల విషయంలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌లు, మాఫీలు ఉంటున్నాయి... మరి అన్నం పెట్టే అన్నదాతల పరిస్థితి ఏమిటి? అని ఆలోచించిన మహనీయుడు. మాజీ ఉప ప్రధాని దేవీలాల్‌తో కలిసి రైతు రుణమాఫీపై ఆలోచన చేసి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలో దాన్ని అమలు చేయించారు. అప్పట్లోనే దేశవ్యాప్తంగా రూ.11వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశారు. అదే ఆ తర్వాత వివిధ రాష్ట్రాల్లో రైతులకు కూడా రుణమాఫీ పథకాల కార్యక్రమాలకు నాందిగా నిలిచింది. ఇప్పటికీ సాధ్యం కాని నదుల అనుసంధానం గురించి ఆ రోజుల్లోనే ఆలోచించిన దార్శనికుడు ఎన్టీఆర్. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా దేశంలోనే తొలిసారిగా కృష్ణా, పెన్నా నదుల అనుసంధానానికి రూపకల్పన చేసిన వ్యక్తి. నిజాంసాగర్, శ్రీరాంసాగర్, శ్రీశైలం కుడి-ఎడమ కాలువ, కల్వకుర్తి, నెట్టెంపాడు, ప్రియదర్శిని జూరాల, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, సోమశిల, కండలేరు, పులిచింతల, మద్దువలస ప్రాజెక్టులతో తెలంగాణ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి పునాది వేశారు. అన్ని మతాలను సమదృష్టితో చూసిన రామారావు హయాంలోనే దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటైంది. సాహసం, సంకల్పం, నైతికబలం, లక్ష్యశుద్ధి పుష్కలంగా ఉండి అన్నింటికీ మించి హ్యూమనిజమే నా ఇజం అన్న మహానేత నందమూరి తారక రామారావు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తొలుత ఒకరిద్దరం అనుకున్నాం. ఆ మహామనిషికి చెందిన సినీ, రాజకీయ చరిత్రను వెలుగులోకి తేవడానికి క్రమంగా అనేకమందిని భాగస్వాముల్ని చేసుకున్నాం. నాతో పాటు ఏపీ శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్టీఆర్ వెబ్‌సైట్ సీఈవో అశ్విన్ అట్లూరి, సినీ నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్, పంపిణీదారు అట్లూరి నారాయణరావు, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ విక్రమ్ పూల, సీనియర్ జర్నలిస్ట్ భగీరథ, కంతమనేని రవిశంకర్, ఆలిండియా ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు శ్రీపతి సతీష్, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలల బోర్డు సభ్యుడు రామ్మోహన్‌రావు, కాసరనేని రఘు, మధుసూదన రాజు, పారా అశోక్, మండవ సతీష్ తదితరులు ఈ కృషిలో భాగస్వాములు అయ్యారు. భవిష్యత్ తరాలకు మహోన్నతమైన ఎన్టీఆర్ జీవిత చరిత్రను అందించే క్రమంలో 'శక పురుషుడు' పుస్తకాన్ని ప్రచురించాం. శాసనసభలోనూ, ఇతర వేదికల మీద ఎన్టీఆర్ చేసిన ప్రసంగాలను విడివిడిగా రెండు పుస్తకాలుగా తీసుకొచ్చాం. యువతరానికి కూడా చెప్పేందుకు ఎన్టీఆర్ పేరుతో ఒక సమగ్ర వెబ్‌సైట్ రూపొందించాం. ఈ మా ప్రయత్నానికి అందరి సహకారం లభించడం, కార్యక్రమం విజయవంతం కావడం వెనక అన్నగారి ఆశీర్వాదం ఉందన్నది మా సునిశ్చిత విశ్వాసం.

# అప్పులు, ఆత్మహత్యల సుడిగుండంలో కౌలు రైతులు

కౌలుదార్ల రక్షణ పేరుతో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఏ ఒక్క పథకం వీరిని ఆదుకోవడంలేదు. అందువల్ల సొంత భూమి కలిగిన రైతుల సేద్యం ఖర్చుల కంటే కౌలు రైతుల ఖర్చులు దాదాపు రెట్టింపు అవుతున్నాయి. దీనితో కౌలుదార్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తమకున్న కొద్దిపాటి భూమిని కూడా కోల్పోయి భూమి లేని నిరుపేదల్లో కలుస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో అత్యధికం కౌలు రైతులవే. ఈ వాస్తవ పరిస్థితులు ప్రభుత్వాలకు, పాలకులకు తెలియనివి కావు. అయినా కౌలు రైతులను వారు సరైన పద్ధతుల్లో ఆదుకోకపోవడం వెనుక పాలక వర్గాల సామాజిక, రాజకీయ ప్రయోజనాలు వున్నాయి. రాష్ట్రం మొత్తం సాగుభూమిలో సుమారు 49 నుండి 53 శాతం భూమిని కౌలు రైతులు సాగుచేస్తున్నారు. ఇందులో అత్యధికమంది సామాజికంగా వెనుకబడిన కులాలకు చెందిన భూమి లేని నిరుపేదలు. నకిలీ విత్తనాలు, ప్రకృతి వైపరీత్యాలు, పంటలకు గిట్టుబాటు ధరలు, పెట్టుబడి ఖర్చులు, రుణ సదుపాయం, మార్కెటింగ్ సమస్యల్లాంటి వాటికి అదనంగా నగదు కౌలు చెల్లించాల్సి రావడం కౌలుదార్లు ఎదుర్కొంటున్న అదనపు సమస్య. పంటల రకాలను, నేల స్వభావాన్ని బట్టి కౌలు రేట్లు వుంటున్నాయి. ప్రభుత్వాల ద్వారా రైతులకు అందుతున్న పంట రుణాలు, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు, రైతు బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం, రైతు భరోసా....వంటి ఏ సహాయం వీరికి అందడంలేదు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీకి అప్పులు చేసి సాగు చేయాల్సిన పరిస్థితి వీరిది. కౌలుదార్ల రక్షణ పేరుతో ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఏ ఒక్క పథకం వీరిని ఆదుకోవడంలేదు. అందువల్ల సొంత భూమి కలిగిన రైతుల సేద్యం ఖర్చుల కంటే కౌలు రైతుల ఖర్చులు దాదాపు రెట్టింపు అవుతున్నాయి. దీనితో కౌలుదార్లు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. తమకున్న కొద్దిపాటి భూమిని కూడా కోల్పోయి భూమి లేని నిరుపేదల్లో కలుస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యల్లో అత్యధికం కౌలు రైతులవే. ఈ వాస్తవ పరిస్థితులు ప్రభుత్వాలకు, పాలకులకు తెలియనివి కావు. అయినా కౌలు రైతులను వారు సరైన పద్ధతుల్లో ఆదుకోకపోవడం వెనుక పాలక వర్గాల సామాజిక, రాజకీయ ప్రయోజనాలు వున్నాయి.




### గుర్తింపునకు నోచుకోని కౌలు రైతులు

రాష్ట్రంలో ఎంతమంది కౌలు రైతులు ఉన్నారో ప్రభుత్వం దగ్గర ఖచ్చితమైన లెక్కలు లేవు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వాలంటీర్ వ్యవస్థ వాటి ద్వారా పరిపాలన వ్యవస్థను గ్రామ కేంద్రంగా మార్చామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు కౌలు రైతులను గుర్తించడం పెద్ద కష్టమా? కౌలు రైతులను గుర్తిస్తే వారికి గుర్తింపు కార్డులు అందుతాయి. తద్వారా పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీలు, పంట నష్టపరిహారాలు, రైతు భరోసా సహాయాలు అందే అవకాశాలు వుంటాయి. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో దాదాపు ఆరు లక్షల మంది వుండగా, మొత్తం కౌలుదార్లలో కోస్తా జిల్లాల్లోనే సుమారు 78 శాతం మంది వున్నారు. పూర్తిగా వర్షం మీద ఆధారపడిన రాయలసీమ జిల్లాల్లో కూడా కౌలు రైతులు పెరుగుతున్నారు. రైతు స్వరాజ్య వేదిక అంచనా ప్రకారం రాష్ట్రంలో కౌలు సాగుచేస్తున్న వారిలో 50 శాతం మంది భూమి లేని నిరుపేదలు కాగా, ఎకరం లోపు స్వంత భూమి వున్నవారు 35 శాతం మంది. అంటే మొత్తం కౌలురైతుల్లో 85 శాతం మంది నిరుపేదలు. వీరిలో 89 శాతం మంది బిసి, ఎస్సీ కుటుంబాల వారు. వీరిని చిత్తశుద్ధితో ఆదుకోకుండా సామాజిక న్యాయం గురించి, వ్యవసాయం గురించి, రైతు భరోసా గురించి, నగదు బదిలీ గురించి ఎంత చెప్పినా ప్రయోజనం ఏమిటి ? రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వున్నట్లుగా వివిధ అంచనాలు చెబుతుంటే ప్రభుత్వ అనుకూల మీడియా ఏజెన్సీలు 2021లో 16 లక్షల 483 మంది కౌలుదార్లు వున్నట్లు అంచనా వేశాయి. వీరందరికి గుర్తింపు కార్డులు ఇస్తామని, పంట రుణాలు అందివ్వడంతో పాటు, పంట నష్టపరిహారం వాస్తవ సాగుదార్లకు అందేలా చేస్తామని గత ఎన్నికల ముందు వైసిపి నేత ప్రస్తుత ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం కౌలుదార్లకు సరైన న్యాయం చేయలేకపోయామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. తర్వాతనైనా కౌలుదార్లకు న్యాయం చేసింది లేదు. పాలకుల లెక్కల ప్రకారం 16 లక్షలకు పైగా వున్న కౌలుదార్లలో కేవలం 4,87,000 మందికి గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) ఇవ్వాలని 2021లో లక్ష్యం పెట్టుకొని, లక్ష్యంలో సగం మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేక పోయారు. చిత్తూరు జిల్లాలో 1 శాతం, అనంతపురంలో 2 శాతం, శ్రీకాకుళంలో 6 శాతం, కడప జల్లాలో 14 శాతం కౌలుదార్లకు మాత్రమే ఈ కార్డులు అందాయి. ఈ లెక్కన 16 లక్షల మందికైనా గుర్తింపు కార్డులు అందాలంటే మరో పుష్కర కాలం ఎదురుచూడాలి. ఈ కార్డులు పొందిన వారిని సామాజిక తరగతుల వారీగా పరిశీలిస్తే వాస్తవాలు మరింత ఆశ్చర్యం కలిగిస్తాయి. కౌలుదార్లలో 29 శాతం మంది ఓ.సి లు వుండగా సిసిఆర్‌సి కార్డులు పొందినవారిలో వీరు 41 శాతంగా వున్నారు. కౌలుదార్లలో 40 శాతం మంది బి.సి లు వుంటే 28 శాతం మంది మాత్రమే పొందారు. కోస్తా జిల్లాల్లో భూ యజమానులు వాస్తవ సాగుదార్లకు కాకుండా సాగులో లేని తమ బంధువులకు, తమ సామాజిక వర్గానికి చెందిన వారికి సిసిఆర్‌సి కార్డులు ఇప్పించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ ధోరణి ఒక్క కోస్తా జిల్లాల్లోనే కాదు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కొనసాగుతుంది.

### పంట రుణాల్లో కౌలు రైతులకు ద్రోహం

2019-20 నుండి 2021-22 వరకు రాష్ట్రంలో 307.20 లక్షల మంది రైతులకు రూ.4,37,828 కోట్లు వ్యవసాయ రుణాలుగా బ్యాంకులు ఇచ్చాయి. ఇందులో వాస్తవ సాగు ఆధారంగా కౌలుదార్లు పొందాల్సిన రుణాలు రూ. 2,32,914 కోట్లు. కాని కౌలు రైతులు పొందిన రుణాలు కేవలం రూ. 350 కోట్లు. పంటలు సాగు చేయని భూ యజమానులు సుమారు 2,32,564 కోట్ల రూపాయలు పంట రుణాలు పొందారు. వారిలో చాలామంది ఈ డబ్బుతో వ్యాపారాలు, కాంట్రాక్టులు, వడ్డీ వ్యాపారాలు, ప్రైవేటు విద్యాలయాలు, ఆసుపత్రుల లాంటివి నిర్వహిస్తూ భారీగా లాభపడుతున్నారు. కేంద్రం 2020-21లో రూ. 16.50 లక్షల కోట్ల పంట రుణాలు ఇచ్చినట్లు పార్లమెంట్‌లో ప్రకటించారు. ఈ సంవత్సరం రూ.18 లక్షల కోట్లు ఇస్తామన్నారు. దేశంలో సాగుదార్లలో 50 శాతం మంది కౌలు రైతులు వున్నారు. వీరికి అందే ప్రభుత్వ రుణ సదుపాయం నామమాత్రం. 67 వేల మంది కౌలుదార్లు వున్న అనంతపురం జిల్లాలో కేవలం 48 మందికి ఒక్కొక్కరికి సగటున రూ.29 వేల చొప్పున బ్యాంకు రుణాలు అందాయి. పంటలు సాగు చేయకుండా భూమి మీద యాజమాన్య హక్కు వుండడం వల్ల భూస్వాములు, ధనిక రైతులు ఒకవైపు కౌలుదార్ల నుండి నగదు కౌలు, మరోవైపు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకి పంట రుణాలు, ప్రభుత్వాలు ప్రకటించే పంటల పరిహారం, రైతు భరోసా లాంటివి పొందుతున్నారు. ఈ డబ్బుతో కొందరు వివిధ వ్యాపారాలు చేస్తూ ముప్పేట లాభపడుతుంటే కౌలు రైతులు కుదేలవుతున్నారు.

### పంట సాగు చేసిన వారికి పరిహారం అందదు

2019-20 నుండి 2022-23 వరకు రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల 30.86 లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ మే నెలలో కురిసిన వర్షాలు, తీవ్ర గాలుల వల్ల 7 వేల హెక్టార్లలో పంటలు, రెండు వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయని, ఇన్‌పుట్ సబ్సిడీ కోసం కనీసంగా రూ.288 లక్షలు అవసరమని అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ఈ నష్టంలో సగానికి పైగా కౌలుదార్లు నష్టపోయారు. భూమికి కౌలు చెల్లించడంతో పాటు, పంటల పెట్టుబడి, కుటుంబ శ్రమ మొత్తం కోల్పోయారు. అప్పుల భారం పెరిగిపోతుంది. ప్రభుత్వాలు ప్రకటించే పరిహారం, పంటల బీమా లాంటివి ఏవీ వీరి దరిదాపుల్లోకి రావడంలేదు. గత ప్రభుత్వం 2014-2019 వరకు సబ్సిడీ విత్తనాలకు, సున్నా వడ్డీకి, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, ధాన్యం కొనుగోలు కోసం మొత్తం రూ. 5,942 కోట్లు బకాయి పెట్టినట్లు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటిని చెల్లించడంతో పాటు, 2019 నుండి 2023 ఏప్రిల్ వరకు రూ. 1911.8 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా రైతులకు చెల్లించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి ఈ నెలలో ప్రకటించారు. ఇందులో వాస్తవ సాగుదార్లయిన కౌలు రైతులకు అందింది ఎంత? నిజమైన సాగుదార్లయిన కౌలురైతులకు ప్రభుత్వ సహాయం అందకపోతే వ్యవసాయం ఎలా బాగుపడుతుంది?

### కౌలు రైతుల ఆత్మహత్యలు

2016 నుండి 2021 వరకు దేశవ్యాప్తంగా 63,722 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మన రాష్ట్రంలో 2020లో 889 మంది, 2021లో 1065 మంది అంటే 14.5 శాతం అదనంగా రైతులు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నట్లు అధికార లెక్కల చెబుతున్నాయి. వాస్తవ పరిస్థితి ఇంతకు రెండింతలు వుంటుంది. అనంతపురం జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే గత నాలుగు సంవత్సరాల్లో 85 మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వాస్తవ లెక్కల ప్రకారం సుమారు 294 మంది వున్నారు. పంటల పెట్టుబడి ఖర్చులు పెరగడం, గిట్టుబాటు ధరలు అందకపోవడం, ప్రభుత్వ రుణ సదుపాయం తగ్గిపోవడం, ప్రకృతి వైపరీత్యాలు, కౌలు చెల్లింపులు ఈ ఆత్మహత్యలకు ప్రధాన కారణాలుగా వున్నాయి. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు చెబుతున్న రూ.5 లక్షల పరిహారం వాస్తవ సాగుదార్లయిన కౌలు రైతులకు అందడంలేదు. వీరి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోవడమే కాక, ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి అనాథలుగా మారుతున్నారు.

### చివరి సాగుదారుడు కౌలు రైతు

వ్యవసాయంలో చివరి సాగుదారులు కౌలు రైతులు. వ్యవసాయం మీద చివరి విశ్వాసాధారులు కూడా వీరే. స్వాతంత్ర్యానంతరం పాలకులు చేపట్టిన విధానాల వల్ల భూస్వాములు, ధనిక రైతులు గ్రామాల్లో భూములపై ఆధిపత్యం కొనసాగిస్తూనే పట్టణాలకు, నగరాలకు ఎగబాకి వ్యాపారులుగా, కాంట్రాక్టర్లుగా, వడ్డీ వ్యాపారులుగా, రియల్ ఎస్టేట్‌దారులుగా మారారు. వీరి పొలాలన్నీ కౌలుదార్లు సాగుచేస్తున్నారు. మధ్యతరగతి రైతుల్లో ఎక్కువ కాలం వ్యవసాయ కూలీల మీద ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందుతూ, వ్యవసాయం గిట్టుబాటు కాక సాగు పట్ల నిరాసక్తతతో వుంటున్నారు. వీరిలో కొందరి పిల్లలు ఐటి లాంటి ఉద్యోగాలు చేస్తూ ఎక్కువ మొత్తాలను ఆర్జిస్తుంటే, వీరు మాత్రం గ్రామాల్లో వుంటూ వ్యవసాయ భూములను కౌలుకు ఇవ్వడం, కౌలుదార్లకు అవసరమైన పంట పెట్టుబడులకు, ఇతర అవసరాలకు వడ్డీకి అప్పులు ఇస్తూ ధనిక రైతులుగా మారుతున్నారు. చిన్న, సన్నకారు రైతులు తమకు వున్న కొద్ది పొలానికి తోడు కౌలు భూములు సాగు చేస్తూ గ్రామాలను వదలలేక, వ్యవసాయం తప్ప ఇంకో పనికి పోలేక, సామాజిక గౌరవం కోసం సాగు కష్టాల సుడిగుండంలో వున్నారు. కౌలు సేద్యం చేస్తున్న కౌలుదార్లను ఆదుకునే చర్యలు చిత్తశుద్ధితో చేపట్టకుండా వ్యవసాయాభివృద్ధి గురించి చెప్పేవన్నీ మోసపు మాటలుగా నిలిచిపోతాయి.

# వాడికి నేర్పు

వాడికి రెక్క లిచ్చావ్
చిట్టి పొట్ట కోసమో
బుజ్జి గూడు కోసమో..
ఎలాగూ ఎగురుతాడు

పర్వతపు శిఖరం దాకా ఎగరమనో
తనదైన జెండా ఒకటి
పాతేసుకోమనోజి
ఆ రెక్కలను ఎలాగూ నిమురుతావ్

దిశ అదొకటేనా
నిర్దేశించేది రెక్కలకు మాత్రమేనా..

కాలి గోళ్ళ కూ కాస్త నేర్పు..!

ఆడపిల్లల్ని తన్నుకుపోయి
గుచ్చి గుచ్చి గాయం చేసి
పొడిచి పొడిచి..ప్రాణం తీసేసేందుకా..
వాడికి గోళ్ళున్నది..?

కొమ్మలను కరుచుకునేందుకు కదా..!


నేర్పితే గీర్పితే..
కల్మషం లేకుండా కరగడం నేర్పు
అమానుషాలకు..ఆగడాలకు
ఆమడదూరముండేలా నేర్పు

తల్లిని చెలిని..అక్కను చెల్లిని
అక్కున చేర్చుకోవడం నేర్పు

ఆక్షేపణ..ఆరడి
కూల్చి..కాల్చే విధ్వంసమూ..
జీవనాలలోకి చొరబడటం కాదు..!

ఆద్యంతం..
ఆడబిడ్డలకు తోడుగా ఎగర నివ్వడం నేర్పు
!

వివక్ష లెరుగని
పిట్ట దొడ్డ మనసును
లోయలలో ఎగిరే..రెక్కల బలాన్ని
రహదారుల్లో సంచరించే..నిర్భీతిని
ఆడపిల్లల్లోకి ఒంపమని నేర్పు



అడ్డదిడ్డంగా ఎగిరితే
వాడి రెక్కలను తెగేసే అవకాశం
ఎప్పుడూ ఉందనే నేర్పు..!

**- డా.దారల విజయ కుమారి**

## గోలి.ఆనందరావు దంపతులకు మాజీమంత్రి బాలినేని పరామర్శ




చీరాల, మే 28, ప్రజాపాలన : చీరాల మండలం ఈపూరు పాలెం పంచాయతీ పరిధిలో, ఆంధ్రప్రదేశ్ పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ గోలి కుమారి, ఆనందరావు ల కుమార్తె గోలి శ్రావణి మృతి చెందిందని తెలిసి, చీరాల విచ్చేసి ఈపూ రుపాలెంలోని వారి స్వగృహా నికి వెళ్లి, శోక సంద్రంలో మునిగి ఉన్న ఆనందరావు, కుమారి దంపతులను, ఒంగోలు శాసన సభ్యులు, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పరామర్శిం చారు. తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అధైర్య పడవద్దు.. అని, గోలి ఆనందరావు దంపతులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. మాజీ మంత్రి బాలినేని తో పాటు, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి, ఎమ్మె ల్సీ పోతుల సునీత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఒంగోలు బిసి సెల్ ప్రెసిడెంట్ గోలి తిరుపతిరావు, గోలి వెంకట్రావు, గోలి అంజలి దేవి, మేడా వెంకట్రావు, బిట్రా శ్రీను, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, కొసనం భాస్కర రావు, గోలి గంగా ధర్, తదితర నాయకులు ఉన్నారు.

## నూజివీడు టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి



విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, అన్నా అనే పదాలకు నిలువెత్తు రూపం, తెలుగువారి ఖ్యాతిని నలు దిక్కులు చాటిన పురాణ పురుషుడు నందమూరి తారక రామారావు నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ప్రజానాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు మండలపార్టీ అధ్యక్షులు ముసునూరు రాజా, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్, నూజివీడు మండల క్లస్టర్ ఇంచార్జ్ యనమదల సత్యనారాయణ, నియోజవర్గ తెలుగురైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోటి సంగీతరావు, పట్టణ కౌన్సిలర్ తిరుమలశెట్టి సాధన లక్ష్మి స్రవంతి, ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ నాయకురాలు గొల్లు దుర్గదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా ఎదగాలి



నూజివీడు మే 28 ప్రజాపాలన ప్రతినిధి: సమాజంలోని సమస్యలను ఎత్తి చూపడంతో పాటుగా సామాజిక స్పృహతో ముందడుగు వేసే పాత్రికేయులు సమాజంలో అరుదుగా కనిపిస్తుంటారు. అలాంటి వారిలో నూజివీడు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నీలావన వెంకటేశ్వర్లు(వెంకట్) అవకాశం ఉన్న ప్రతిసారి రక్తదానం చేస్తూ తనలోని సామాజిక సేవను చాటుతూ ఉంటారు. ఈరోజు మే 27వ తేదీ రాత్రి నూజివీడులోని తాతయ్య బాబు ఆసుపత్రిలో ఓ నిరుపేద కుటుంబం కోసం అత్యవసరంగా రక్తం (ఓ నెగిటివ్) కావలసి ఉ ండగా, ఆసుపత్రిలోని మాజీ కౌన్సిలర్ లవ కుమార్ సంప్రదించడం జరిగింది. వెంటనే ఆసుపత్రికి వచ్చిన పాత్రికేయుడు వెంకట్ (30 వ సారి) రక్తదానం చేసి తన సామాజిక స్పృహను మరోసారి చాటుకున్నాడు. వృత్తిరీత్యా పాత్రికేయుడు... ప్రవృత్తి రీత్యా.... సామాజిక వేత్తను మేల్కొల్పుతూ.... మరెందరికో మార్గదర్శిగా నిలిచిన జర్నలిస్ట్ వెంకట్ అభినందనీయులు.... నేటి తరం యువతకు ఆదర్శనీయులు...

# ఎన్టీఆర్ అంటే ఒక చరిత్ర...: ఎమ్మెల్యే ఏలూరి

### పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

### ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు,ఘన నివాళులు

### పలుచోట్ల అన్నదానాలు, కేక్ కటింగ్, స్వీట్ల పంపిణీ

పర్చూరు, మే 28, ప్రజాపాలన : విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు ఆదివారం పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. పర్చూరు నియోజకవర్గంలోని, ఆరు మండలాల్లోని, ఆయా గ్రామాల లో, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ విగ్రహాల వద్ద కూడళ్లను, వనువు పచ్చతోరణాలతో, రంగు రంగుల పూలతో అలంకరించారు. కారణ జన్ముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు గుర్తుచేసుకున్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆయన నివాసంలో, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుజాతి చరిత్రను, ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత తెలుగు శిఖరం ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక చరిత్ర అన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే, ప్రభుత్వాన్ని నెలకొల్పి చరిత్ర సృష్టించా రన్నారు. ప్రజల గుండెల్ని గెలిచిన మహా నేత అన్నారు. దేశంలో రాజకీయపార్టీలకు సింహ స్వప్నం ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ చరిత్రను తిరగ రాసే నేతలు ఇక లేరన్నారు. ప్రజా సంక్షేమమే ఊపిరిగా, అభివృద్దే ఆయు ధంగా పనిచేశారని కొనియా డారు. కిలో రూ.2 బియ్యం పథకం పెట్టి, ఎన్టీఆర్ పేదింటి పెద్దకొడుక య్యాడన్నారు. పేదలందరికీ కూడు, గూడు కల్పించాలనే,తన లక్ష్యాన్ని నెరవేర్చిన చారిత్రక పురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు.

**ఊరూ వాడా శతజయంతి సంబరాలు**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలను, పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, 6 మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో, ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు శివరాత్రి శ్రీనివాసరావు, సాంస్కృతిక విభాగం పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు వంగవోలు నాగేశ్వరరావు, బాపట్ల పార్లమెంటు తెలుగు దేశం పార్టీ కోశాధికారి చిరంజీ వి, పెంటాల శ్రీనివాసరా వులు పూలమాలవేసి నివాళు లర్పించారు. మార్టూరు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, ఎన్టీఆర్ విగ్రహానికి మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు రమాదేవి లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని నాగరాజు పల్లి, దేగరముడి, మార్టూరు తదితర ప్రాంతాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కారంచేడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.కారంచేడు మండలం స్వర్ణ, స్వర్ణ పాలెం, రంగప్ప నాయుడు వారి పాలెం, తిమిడిదపాడు, కొడవలి వారి పాలెం గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనం తరం భారీ అన్నదాన కార్యక్రమాలని నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీహరి, సురేంద్రబాబు, శ్రీనివాస రావు, పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, పర్చూరు దేవరపల్లి, అడుసుమల్లి, నాగులపాలెం, గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి,



అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. యద్దనపూడి మండలంలో అనంతవరం, గన్నవరం, యద్దనపూడి, పూనూరు, పోలూరు, వింజనం పాడు, గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రంగయ్య చౌదరి సీతయ్య, తారక రామారావు, వంశి, సాంబయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు. ఇంకొల్లు మండల కేంద్రంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గొల్లపాలెం, పావులూరు, ఇంకొల్లు, దుద్దుకూరు, భీమవరం, గంగ వరం, నాగండ్ల తదితర గ్రామాల్లో శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మార్కు, మాజీ జెడ్పిటిసి సభ్యులు వీరగం ధం ఆంజ నేయులు, వెంకట్రావు, వసంత శ్రీనివాసరావు, రమేషు, శ్రీనివా సరావు, రఫీ, గౌతమ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'భవిష్యత్‌కు గ్యారంటీ'

(మొదటి పేజీ తరువాయి)

**ఉద్యోగులకు జీతాలు రావడం లేదు...**

" జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు రావడం లేదు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్నది టీడీపీ సిద్ధాంతం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్‌ప్లాన్ తెచ్చాం. పేదల పక్షపాతి టీడీపీ. టీడీపీపై నమ్మకంతో రాజధాని కోసం రైతులు భూములు ఇచ్చారు. 6 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చాం. నాలుగేళ్లలో జగన్ ఎంతమందికి ఉ ద్యోగాలు ఇచ్చారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ లేదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ నేతలది అహంకారంతో కూడిన పాలన. దళిత యువకుడిని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేశారు" అని చంద్రబాబు మండిపడ్డారు.

**జగన్ పనైపోయింది.. ఇక మళ్లీ ఇక రాడు**

" మహానాడుకు ఇబ్బందులు పెట్టే చర్యలకు పాల్పడ్డారు. పోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారా?. వైసీపీవి చిల్లర, పనికిరాని రాజకీయాలు. ధరల బాదుడుతో పేదలపై భారం మోపుతున్నారు. జగన్ పేదల రక్తం తాగుతున్నారు. నకిలీ మద్యం, జేబ్రాండ్‌తో పేదల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. జగన్, వైసీపీ నేతలు దోచుకున్న డబ్బును జప్తు చేస్తాం. ఆ డబ్బును పేదలకు పంచుతాం. అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తాం. జగన్ అసమర్థతతో రాష్ట్రం అప్పులపాలైంది. నేను వేసిన ఫౌండేషన్ వల్లే ఇప్పుడు తెలంగాణకు భారీ ఆదాయం. జగన్ చేతకానితనం వల్ల పారిశ్రామికవేత్తలు పారిపోతున్నారు. రాష్ట్రంలో డగ్స్, గంజాయి, మహిళలపై అత్యాచారాలు పెరిగాయి. పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని మారుస్తాం. జాబు రావాలంటే మళ్లీ బాబు రావాలని ప్రజలు నమ్ముతున్నారు. జగన్ పనైపోయింది.. ఇక మళ్లీ ఇక రాడు.. రాలేదు. మళ్లీ టీడీపీ అవసరం వచ్చింది.. సమయం లేదు మిత్రమా" అని చంద్రబాబు గర్జించారు. ఏపీ ని కాపాడుకోవడానికి ముందుంటామని పునరుద్ఘాటించారు. అడ్డుకోవాలని చూస్తే తొక్కుకుంటూ వెళ్తామని హెచ్చరించారు. ఇంతవరకు తన మంచితనాన్నే చూశారని, రాజకీయ రౌడీలకు శిక్ష వేసే బాధ్యత తనదన్నారు.

**ఎన్టీఆర్ శకం అని చెప్పుకోవాలి....**

ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టి ఎంతో కష్టపడి పైకి ఎదిగారని కొనియాడారు. తెలుగువారి రుణం తీర్చుకోవడానికే పార్టీ పెట్టారని చెప్పారు. క్రీస్తుశకం లాగే.. ఎన్టీఆర్ శకం అని చెప్పుకోవాలన్నారు. మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దని గుర్తుచేశారు. టీడీపీని దెబ్బతీయాలని చూసినవారే దెబ్బతిన్నారని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలతో ముందుకు వచ్చామని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా రాజమహేంద్రవరం సమీపంలోని వేమగిరిలో టీడీపీ 'మహానాడు' రెండవ రోజు భారీ బహిరంగ సభ జరిగింది. తారకరత్న సహా మృతి చెందిన టీడీపీ శ్రేణులకు మహానాడు నివాళి అర్పించింది. గాలివాన బీభత్సం సృష్టించినప్పటికీ కార్యకర్తలు, నేతలు చెదిరిపోలేదు. వర్షాన్ని సైతం లెక్కచేయక ప్రాంగణంలోనే ఉన్నారు. దీంతో సభ సజావుగా సాగింది. అధినేత చంద్రబాబు ప్రసంగాన్ని ఆస్వాధించారు.

**టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవం**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజమండ్రిలో ప్రారంభమైన టీడీపీ మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. చంద్రబాబుకు మద్దతుగా 11 నామినేషన్లు వచ్చాయి. పోటీలో మరెవరూ లేకపోవడంతో మరోసారి చంద్రబాబుకే పార్టీ జాతీయ పగ్గాలు అప్పగించారు. ఇక.. కమిటీల ఏర్పాటుపై సర్వాధికారాలు చంద్రబాబుకే అప్పగించారు. అనంతరం చంద్రబాబు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణం చేశారు. మహానాడులో చంద్రబాబు మాట్లాడుతూ.. పేదవాళ్ల కష్టాలు ఎలా ఉంటాయో తనకు తెలుసని, తాను కూడా పేద కుటుంబం నుంచే వచ్చానని వెల్లడించారు. తెలుగు జాతి కోసమే పనిచేస్తున్నానని పునరుద్ఘాటించారు. ప్రధానమంత్రిగా చేసే అవకాశం వచ్చినా సున్నితంగా తిరస్కరించానని తెలిపారు. నా జీవితం తెలుగు జాతికే అంకితం అని స్పష్టం చేశానని పేర్కొన్నారు.

## మహానాడు సభకు మండల తెలుగు తమ్ముళ్లు



గోకవరం, ప్రజాపాలన 28:స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని రాజమహేంద్రవరం లో జరుగుతున్న మహానాడు తెదేపా ప్రతినిధుల సభకు గోకవరం మండలం తెలుగు తమ్ముళ్లు బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్, గోకవరం మండలం తెలుగు యువత అధ్యక్షుడు గుండా శివప్రసాద్, మండల బిసి సెల్ అధ్యక్షులు రాయవరపు శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోర్త చిట్టిబాబు, టౌన్ సెక్రటరీ గున్నారి లాజరు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు పిట్టా అరుణ్, బూత్ ఇంచార్జి చీకట్ల రాజు తదితరులు ప్రతినిధులు సభకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగ పురుషుడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ జన్మించి వంద సంవత్సరాలు కావడం తో ఈ మహానాడు కు ప్రత్యేకత సంతరించుకుందని, ఆ మహానుభావుడి జన్మదినోత్సవాన్ని ఈ సంవత్సర కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అన్నీ దేశాలలోని ఎన్టీఆర్ అభిమానులు ఘనంగా నిర్వహించారన్నారు. తెలుగు వాడి ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. తెలుగువాడు ఈ భూ ప్రపంచంలో ఉన్నంత కాలం ఎన్టీఆర్ కీర్తి ప్రతిష్టలు అజరామరణం అన్నారు. నేడు జరగబోయే మహానాడు బహిరంగ సభ ఒక చరిత్ర కాబోతుందని, దేశంలో అన్నీ రాష్ట్రాల ప్రజలు రాజమహేంద్రవరం వైపు చూస్తున్నారని ఈ మహానాడు తో వైస్సార్సీపీ పార్టీ కాలగర్భంలో కలసిపోవటం ఖాయమని అన్నారు.

## ఘనంగా వెన్నెల కార్యక్రమం...

మచిలీపట్నం మే 28 ప్రజాపాలన :శ్రీశ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము, బచ్చుపేట, మచిలీపట్నం లోని మహతి గ్రంథాలయం వారి నిర్వహణలో మహతి లలిత కళావేదికలో ప్రతినెలా ఆఖరి శనివారం నిర్వహింప బడు నెలనెలా వెన్నెల కార్యక్రమం 27.5.23 శనివారం, 6 గంటల 45 నిమిషములకు కాపవరపు పావని పూర్ణ వందేమాతర గేయాలాపనతో ప్రారంభమై ప్రముఖ కవి , ఓఎన్జిసి రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ వేడిశెట్టి యోగేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ఆయన మాట్లాడుతూ...సమున్నత వ్యక్తిత్వం సార్ధకమైన జీవితం..వెరసి వినాయక్ దామోదర్ సావర్కర్..స్వతంత్ర పోరాటం జైలు జీవితం..జైలులోనే రచనలు చేసిన వైనం.. స్వాభిమానానికి,స్వదేశీ భావనకి,నిలువు టద్దం..సావర్కర్ ,భారతీయిలందరిని ఏక తాటిపై నడిపి జాగృతి పరిచె యత్నం..,దేశసేవ , సాహిత్య సేవచేస్తు ,38 పుస్తకాలు రాసిన వీర సావర్కర్. అంటూ శనివారం వారి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రధానవక్త పెదన గవర్నమెంట్ జూనియర్ కళాశాల అధ్యాపకులు కాళ్లకూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ...సావర్కర్ అనన్యసామాన్యమయిన సాహితీ పిపాసి. ఆయన రచనలపై పరిశోధన ఒక ఉద్యమంలా సాగాలి. ఆయనను 'రేషనలిస్ట్ రాడికల్ హిందూ' అని వ్యాఖ్యానించారు.

## మహానాడు వేదికగా ..

# అరవింద బాబుకు తీపి కబురు

**నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా అరవింద బాబును ప్రకటించిన చంద్రబాబు**

**ఆశావాహులను బుజ్జగించి అరవింద బాబుతో కలిసి పని చేయాలని ఆదేశాలు జారీ**


**నరసరావుపేట అసెంబ్లీ బరిలో మరోసారి బీసీ బిడ్డ అరవింద బాబుకు అవకాశం**

**నియోజకవర్గ ఇన్చార్జిగా వైకాపా అవినీతి,అక్రమాల పై పోరాటాలతో మెరుగైన పని తీరును ప్రదర్శించారని ప్రశంసలు**









పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 28 (ప్రజాపాలన ప్రతినిధి): మహానాడు వేదికగా అరవింద బాబుకు చంద్రబాబు నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థిగా మీరే పోటీ చేస్తారనే తీపి కబురు చెప్పినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. నరసరావుపేట అసెంబ్లీ స్థానాన్ని ఆశించే ఆశావాహులను చంద్రబాబు బుజ్జగించి పార్టీ అధికారంలోకి వచ్చాక మీ అందరికీ సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అరవింద బాబును గెలిపించుకుని నరసరావుపేట అసెంబ్లీలో మళ్లీ తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసే బాధ్యత మీ అందరికీ అప్పగిస్తున్నానని ఆశావాహులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా టిడిపి కార్యకర్తలు అన్నా కష్టమని వస్తే నేనున్నానంటూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎన్నో విధాల సహాయ సహకారాలు అందించారని చంద్రబాబు అరవింద బాబును ప్రశంసించారు. నియోజకవర్గ ఇన్చార్జిగా కార్యకర్తల సంక్షేమం చూసుకుంటూనే..... వైకాపా నేతల అవినీతి అక్రమాలపై అలుపెరుగని పోరాటం సాగిస్తూ... సామాన్య ప్రజలను సైతం ఆలోచింపజేసి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులుగా మార్చి మెరుగైన పనితీరును కనబరిచారని చంద్రబాబు మెచ్చుకున్నారు. నరసరావుపేట అసెంబ్లీ బరిలో బీసీ బిడ్డ అరవింద బాబుకు అవకాశం ఇవ్వడం తెలుగుదేశం పార్టీకి కలిసి వచ్చే అంశం అని రాజకీయ విశ్లేషకులు సైతం విశ్లేషిస్తున్నారు. 2019 జగన్మోహన్ రెడ్డి గాలిలోనూ అరవింద బాబు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి గట్టి పోటీని ఇవ్వగలిగారని, వైసిపి ప్రజా వ్యతిరేక పాలనతో, ప్రజలు విసుకు చెంది ఉన్నారట ఏ సమస్య వచ్చిన ప్రజల పక్షాన నిలబడి పోరాడే అరవింద బాబును 2024 ఎమ్మెల్యేగా చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మరోసారి నరసరావుపేటలో బీసీ బిడ్డ అరవింద బాబుకు అవకాశం కల్పిస్తే నిధులు లేని కార్పొరేషన్లతో బీసీ నాయకత్వాన్ని బలహీనపరిచిన జగన్ రెడ్డికి బుద్ధి చెప్పేలా అరవింద బాబును గెలిపించుకుంటామని బీసీ సంఘ నేతలు బాహాటంగానే ప్రకటిస్తున్నారు. నరసరావుపేటలో అన్ని వర్గాల ప్రజలు అరవింద బాబు నాయకత్వాన్ని బలపరచడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఏమైనా వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

## హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలను సన్మానించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను




జగ్గయ్యపేట మే 28 ప్రజా పాలన ప్రతినిధిఆదివారం జగ్గయ్యపేట పట్టణం జామియా మజీద్ కమిటీ ఆ ధ్వర్యంలో హజ్ యాత్రకు వెళ్లే 13 ముస్లిం సోదరుల ను మందిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, సామినే ని ఉదయభాను ఘనంగా సన్మానించారుఈ సంద ర్భంగా ఉ దయభాను మాట్లాడుతూ ఇప్పటి వరకూ రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లాలంటే హైదరాబా ద్,బెంగళూరు వంటి ప్రాంతాల నుంచి వెళ్లాల్సిన పరి స్థితి ఉండేది.దానికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ఆలోచన చేసి మన రాష్ట్రం నుంచి హజ్‌కు పంపేందుకు కేంద్ర ప్రభుత్వం తో అనేక దఫాలుగా చ ర్యలు జరిపి మొట్టమొదటిసారిగా రాష్ట్రంనుండి ము స్లిం సోదరులు హజ్ యాత్రకు గన్నవరం ఎయి ర్పోర్ట్ నుండి మక్కాయాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అంతేకాకుండా హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరు లపై అదనపు భారం పడకుండా ఒక్కొక్కరికి 80 వేల రూపాయల సహాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు.మొత్తంగా 14.15 కోట్లు విడుదల చేసి ముస్లిం సోదరుల పక్షపాతిగా మ రొకసారి నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో కేడిసి సి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్,మంగోల్లు గ్రామ నాయకులు అన్నేపాక నరసింహారావు, జామియా మ జీద్ కమిటీ ప్రెసిడెంట్ జలీల్,కమిటీ సభ్యులు సయ్య ద్ అలీ,అల్లాబక్షు,రహమతుల్లా ,హబీబ్,మీ సార్, సు భాని,సైదా తదితరు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 28 ప్రజా పాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరితారక రామారావు శత జయంతి ఉత్స వాలలో భాగంగా రాజమహేంద్రవరంలోని జరిగినటు వంటి మహానాడు కార్యక్రమానికి. నందిగామ నియో జకవర్గ.తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసన సభ్యురాలు తంగిరాలసౌమ్య ఆధ్వర్యంలో తె లుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీగా త రలి వెళ్ళినారు.

## కైలాసదన్ అతిథి గృహంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న చిన్నపిల్లల పార్కు ఏర్పాటు పనులను పరిశీలించిన పాలకమండలి అధ్యక్షులు



ప్రజాపాలన న్యూస్. శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అతిథి గృహంలో గంగా సదన్ మరియు కైలాస సదన్ లో చిన్నపిల్లల ఆట స్థలాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పనులను పరిశీలించి ఇంజనీరింగ్ శాఖ అధికారులకు తగు సూచనలు ఆదేశించారు.ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ భరద్వాజ తీర్థంలో నూతనంగా ప్రారంభించిన కైలాస సదన్ అతిథి గృహంలో నూతనంగా ఏర్పాటుచేసిన చిన్నపిల్లలలి లిపార్కును పరిశీలించడం జరిగింది. అదేవిధంగా కొంత పనులను కూడా పూర్తి కావాల్సింది అది త్వరలో పూర్తిచేసి శ్రీకాళహస్తిలి లిశాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం చేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణం మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేసిన భక్తులకు కూడా చిన్నపిల్లలతో పచ్చని చెట్లు మధ్యలో ఆహ్లాద కారం వాతావరణంలో చిన్నపిల్లలు ఆటాడుకునే విధంగా ఏర్పాటు చేశామని తెలిపారులి. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ రాజేశ్వరి, మరియు పట్టణ ప్రముఖులు స్వర్ణ మూర్తి, బాలశెట్టి నరసింహులు, మరియు కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబావారి జయంతి ఉత్సవాలు

**శత జయంతి ఉత్సవాలో భాగంగా 43వ సాయి శత రుద్ర హెూమం ఏకదశ రుద్రాభిషేకం**



కారంపూడి...మే28...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో గల భగవాన్ శ్రీ సత్య సాయి మందిరంలో కలియుగ దైవం భగవాన్ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల నిర్వహించారు ఇందులో భాగంగా 43వ నయామి సాయి శత రుద్రహెూమం మహాన్యాస పూర్వీక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.దాదాపు 12 మంది వేద పండితుల ఆధ్వర్యంలో హెూమాలు ప్రజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ అనంతరం వందలాదిమంది మహిళా భక్తులు చే స్వామివారికి భక్తులు వివిధరకాల అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గ్రామ పెద్దలు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు- మన ప్రభుత్వంకార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మే 28 ప్రజా పాలన ప్రతినిధి పట్టణంలోని 17వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రా వు పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకు న్నా రు ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమా లు అందరికీ అందుతున్నాయో లేదో అనే విషయాన్ని వారినుంచి సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టణంలో 4 ప్రధాన రహదారుల విస్తర ణ పనులు పూర్తవుగానే.నందిగామ రూపు రేఖలు మారిపోతాయన్నారు.ప్రజలకు మంచి జరుగుతుంటే తట్టుకోలేక చంద్రబాబు అండ్ కో దుష్ప్రచారాలు చే యటమే పనిగా పెట్టుకున్నారన్నారువైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆర్థికంగా ఎన్ని సవాళ్లు ఎదు రైనా రైతులకు, అక్కచెల్లెమ్మలకు, అవ్వ తాతలకు, పి ల్లలకు, సామాజిక వర్గాలకు నవరత్నాల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారన్నారుఅమరావతిలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే కు ట్రలు పన్ని తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు ఆపాలని చూసిన్నారన్నారు సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయపో రాటం చేసి మరి.. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్న చరి త్ర వైయస్ జగన్ మోహన్ రెడ్డిదన్నారు ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, కౌన్సి లర్ బాపట్ల సాంబయ్య, వార్డు ఇన్చార్జి పట్టా శ్రీను, బండారు వెంకట్రావు, మేచర్ల విజయమ్మ, సచివాల య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన వైసీపీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు




నందిగామ మే 28 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలో నందమూరి తారక రామారావు శత జయంతి సం దర్భంగా ఎన్టీఆర్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి శా సనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో క లిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిఖ్యా త, నటసార్వభౌముడిగా తెలుగు ప్రజల హృదయా ల్లో చెరగని ముద్ర వేసుకున్న నందమూరి తారకరా మారావు గారికి నందిగామ నియోజకవర్గ ప్రజల తర పున, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున, వ్యక్తిగ తం గా శాసనసభ్యుడిగా ఆయనకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో, క ళాకారుడిగా సినీ నటనలో నందమూరి తారక రా ముని వైభవం అత్యంత విశిష్టమైనదని చెప్పారు. ఆ యన జీవితంలో ప్రతి రంగంలోనూ చరిత మరువని ఘనతను సాధించిన నందమూరి తారక రాముడి శ తజయంతి న నివాళు లర్పించటం గౌరవంగా భావి స్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, యార్లగడ్డ సత్య నారాయణ ప్రసాద్, చిరుమామిళ్ల చిన్ని, సొసైటీ చైర్మ న్ రాయల జానకిరామయ్య, కోమటి రవికుమార్, హా స్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్, గుడివాడ సాంబ శి వరావు, చంద్రశేఖర్, షేక్ ముఖర్జీ, రాజశేఖర్, ముల కలపల్లి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 100వ జయంతి వేడుకలు



కారంపూడి... మే28...ప్రజాపాలన... ప్రతినిధి.. మండలంలోని ఇనుప రాజు పల్లి గ్రామంలో పట్టణంలో మాచర్ల రోడ్ లోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి నందమూరి తారక రామారావుకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు పులిహార పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువనేస్తం అసోసియేషన్ వారు చేస్తున్న సేవలు రాబోయే తరాలకు ఆదర్శం: జెడ్.పి.టి.సీ డాక్టర్ కె తిరుమలయ్య



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : యువనేస్తం అసోసియేషన్ 3 వ వార్షికోస్తవంలో భాగంగా ఏర్పేడు మండల ఆఫీస్ వద్ద జెట్.పి.టి.సి డాక్టర్ కె తరుమలయ్య గారితో యువ నేస్తం అసోసియేషన్ సభ్యులు కలవడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా జెట్.పి.టి.సి డాక్టర్ కె తిరుమలయ్య మాట్లాడుతూ యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ మరియు వారి టీమ్ నిరుపేదవారికి ఎన్నో రకాలుగా సహాయం చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను మేము ప్రతి రోజు చూస్తున్నామని తెలిజేశారు. ఎక్కువగా పేదవారికి ,అలాగే గిరిజన కాలనీలలో విద్యాభివృద్ధి మరియు ప్రమాదంలో గాయపడిన పేద వారికి వారు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా మునిశేఖర్ గారు మాట్లాడుతూ సంస్థ 3 వ వార్షికోత్సవం సందర్భంగా, సంస్థ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు యువనేస్తం అసోసియేషన్ చేసిన కార్యక్రమాలతో కూడిన కరదీపికను జెట్.పి.టి.సి డాక్టర్ కె తిరుమలయ్య గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జె శ్రీనివాస యాదవ్, కోఆప్షన్ మెంబెర్ బత్తిశెట్టి, మండల అధ్యక్షులు కె రమణయ్య యాదవ్, నచ్చునేరి సర్పంచ్ డి ముని రామయ్య, జిల్లా అభివృద్ధి కోఆర్డినేటర్ మరియు చిందేపల్లి సర్పంచ్ సి పెంచిలయ్య,యువనేస్తం అసోసియేషన్ కార్యదర్శి జస్వంత్, ప్రభాకర్ మరియు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## నీతి నిజాయితీలకు నిలువుటద్దం ఒమ్మి నూకరాజు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.జీవించినంతకాలం నీతి నిజాయితీలకు నిలువుటద్దంగా ఒమ్మి నూకరాజు నిలిచారని పలువురు కొనియాడారు. పారిశ్రామికవేత్తగా, రాజకీయ నాయకునిగా,మంచి వక్తగా పేరు పొంది,పెంకుల పరిశ్రమ రంగంలో ఎందరో ఉన్నత స్థితికి వెళ్ళడానికి ఆయన సహాయ సహకారాలు అందించారు అన్నారు. ఆయన స్ఫూర్తితో నే వారి కుమారుడు ఒమ్మి రఘురామ్ ముందుకు వెళుతూ స్వామి వివేకానంద విద్యా సంస్థల ద్వారా విలువలతో కూడిన విద్యానందిస్తున్నారన్నారు. రాజకీయ రంగంలో నిబద్ధత కలిగిన రాష్ట్ర స్థాయి నేతగా ఎదిగారన్నారు. కోడలు ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ జగ్గంపేట జడ్పీటీసీగా సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. వర్ధంతి సందర్భంగా ఒమ్మి రఘురామ్ స్వర్గీయ నూకరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పేదలకు ఒమ్మి రఘురామ్ చీరలు, మామిడి పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నుకరాజు గారి తమ్ముళ్లు ఒమ్మి సూర్యారావు, రామారావు కుటుంబసభ్యులతో పాటు %వీజ్ష%లు గొల్లపల్లి శ్రీను.చెరుకూరి జయరాజ్,ఆకుల శ్రీధర్,మరియు నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కాపవరపు ప్రసాద్,పచ్చిపులుసు వీరబాబు,కొల్లు ఏసు,గొల్లపల్లి ప్రసాద్, కరెడ్ల మణికంత,సానబోయిన సత్తిబాబు,ముల్ల మహామద్,ఇసరపు సురేష్,చెరుకూరి రాజ్ కుమార్,కొల్లు సతీష్,ద్వార సత్తిబాబు, కేతగిరి రఘు, బత్తిన అశోక్ ,బంటు బుజ్జిబాబు, ఇసరపు రాజు, ఇసరపు శ్రీను,ఇసరపు స్వామి, %చీఎ% బ్రహ్మం, దత్తి శ్రీనివాస్,పల్లా రాము, మక్కువ హరీష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



చౌడేపల్లి మండలం ప్రజా పాలన ప్రతినిధి:చౌడేపల్లి మండలం నందమూరి తారక రామారావు గారి 100 వ పుట్టినరోజు సందర్భంగా గౌరవనీయులైన చల్ల రామచంద్రారెడ్డి గారి ఆదేశాల మేరకు గువ్వల రమేష్ రెడ్డి, చిట్టి గారి పార్ధసారథి కార్డ్ పేరి సుబ్రహ్మణ్యం రెడ్డి ఆధ్వర్యంలో పార్ధసారథి ఫామ్ హౌస్ దగ్గర శతజయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మేమంటూ ఇస్తూ రాబోయే రోజుల్లో కార్యకర్తలని ఉత్తేజపరుస్తూ అదేవిధంగా బస్టాండ్ నందు ఎన్ టి రామారావు గారి శతజయంతి సందర్భంగా పటం కు పూజా కార్యక్రమం నిర్వహిస్తూ జోహార్లు అర్పిస్తూ స్వీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమానికి కుమార్ రెడ్డి మండల నాయకులు కాటిపేరు సుబ్రహ్మణ్యం రెడ్డి ప్రచార కార్యదర్శి ముని వెంకటప్ప బంజారా పల్లి బాబు పవన్ గిరి వెంకటరమణ ఆది ప్రభాకర ఎస్సీ సెల్ నెంబర్ పరుగుతున్న చంగల్ రాయుడు గని రెడ్డప్ప మునుస్వామి అనిల్ కళ్యాణ్ రాజంపేట అధికార ప్రతినిధి జయరాం విజయ్ తదితరులు పాల్గొన్నారు

## కుమారదేవంలో ఎన్.టి.ఆర్ శతజయంతి వేడుకలు



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకుని ఈరోజు కుమారదేవం లో ఎన్.టి.ఆర్ విగ్రహం వద్ద వంద కేజీల భారీ కేక్ కట్ చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, తదనంతరం కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆ మహానుభావుడు స్థాపించిన పార్టీ కోసం మేమందరం అహర్నిశలు కష్టబడి మరలా తెలుగుదేశం పార్టీని పటిష్టపరిచి అధికారంలోకి తీసుకురావడమే మా ఏకైక లక్ష్యం గా పని చేస్తామని అన్నారు,అలాగే రాజమహేంద్రవరం జరిగే మహానాడు కు కుమారదేవం గ్రామం నుండి అభిమానులు, కార్యకర్తలతో భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో గోరిజాల సురేష్ ,గద్దే వాసు,కాంద్రు సుజన్ కుమార్,పల్లోతు బాలు, గోరిజాల బుజ్జియ్య,మంచాల వెంకయ్య, మద్దాల సత్తిబాబు, ఈరి కొండలరావు,మిద్దే బాపిరాజు,మిద్దే దుర్గారావు,కాట్రూ లక్ష్మణరావు, తిగిరిపల్లి సుబ్బారావు, చిడిపి కార్తీక్ బాబు,మల్లిపూడి నాంచారయ్య,లు పాల్గొన్నారు.

# శైవ ఆగమం ప్రకారం ప్రతిష్ట జరగాలని ఉత్తర్వులు జారీచేసిన స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ కి దన్యవాదములు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం విన్నపము మేరకు ఎపి స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ గారు పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం లో వెంచేసి యున్న శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ప్రతిష్ట శైవఆగమం ప్రకారమే డిపార్టుమెంటు వారు జరపవలెను అని వుత్తర్వులు ఇచ్చారు. ఈ విషయము పై కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యనమండ్ర.సత్య సీతా రామ శర్మ (మురమళ్ల. రాంబాబు), రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్ కుమార్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ కమీషనర్ వారికి సంఘము తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ సమావేశం లోశైవ ఆగమం ప్రకారము ప్రతిష్ట జరగాలని ఉత్తర్వులు జారీచేసిన స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ కి దన్యవాదములు. శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం విన్నపము మేరకు ఎపి స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ గారు పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం లో వెంచేసి యున్న శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ప్రతిష్ట శైవఆగమం ప్రకారమే డిపార్టుమెంటు వారు జరపవలెను అని వుత్తర్వులు ఇచ్చారు. ఈ విషయము పై కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యనమండ్ర.సత్య సీతా రామ శర్మ (మురమళ్ల.రాంబాబు), రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్ కుమార్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ కమీషనర్ వారికి సంఘము తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నాము. ఈ సమావేశం లోశైవ ఆగమం ప్రకారము ప్రతిష్ట జరగాలని ఉత్తర్వులు జారీచేసిన స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ కి దన్యవాదములు. శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం విన్నపము మేరకు ఎపి స్టేట్ ఎండోమెంట్ కమీషనర్ గారు పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామం లో వెంచేసి యున్న శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం లో స్వామి వారి ప్రతిష్ట శైవఆగమం ప్రకారమే డిపార్టుమెంటు వారు జరపవలెను అని వుత్తర్వులు ఇచ్చారు. ఈ విషయము పై కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యనమండ్ర.సత్య సీతా రామ శర్మ (మురమళ్ల.రాంబాబు), రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్ కుమార్ గారికి ధన్యవాదములు తెలియజేస్తూ కమీషనర్ వారికి సంఘము తరుపున బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, చందలూరి వెంకట మల్లేశ్వర పవన్ కుమార్, కారంచేటి శ్రీనివాస కుమార్, బెల్లంకొండ సుబ్బారావు, బెల్లంకొండ నరసింహారావు, మామిళ్ళపల్లి శ్రీనివాస మూర్తి, కొండకావూరి ప్రేమ్ కుమార్, కొడవటిగంటి పార్వతయ్య, కొండకావూరి వేణు, హరినాధశర్మ తదితరులు దన్యవాదాలు తెలియ జేయుటం జరిగింది.

## మహానాడుకు భారీగా తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు



నరసాపురం, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు రెండవ రోజు ఆదివారం నరసాపురం నియోజకవర్గం నుండి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయం నుండి సుమారు పదివేల మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్సులు, కార్లు, మినీ బస్సులు తదితర వాహనాలలో ఆదివారం రాజమండ్రిలో నిర్వహిస్తున్న మహానాడు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు తరలి వెళ్లారు. ఈ వాహన ర్యాలీని తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు జండా ఊపి ప్రారంభించారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం





కారంపూడి...మే28...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణంలోని వడ్డెర కాలనీ లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైంది బాధితులు బత్తుల మరియమ్మ తెలిపిన వివరాల ప్రకారం 5 సవర్ల బంగారం ఐదు లక్షల డబ్బులు 20 తులాల వెండి వీటితోపాటు గృహ సామాగ్రి కాలిపోయినట్లు బాధితురాలు తెలిపారు స్థానికులు సమాచారం మేరకు మంటలను అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునేసరికి స్థానికులు మంటలు అదుపు చేశారు.

## విద్యార్థులకు యోగాలో శిక్షణ




నరసాపురం, మే 28 (ప్రజాపాలన ప్రతినిధి) :స్థానిక ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం బాల బాలికలచే పుస్తక పఠనం, పుస్తక సమీక్ష నిర్వహించారు. అనంతరం బాల బాలికలకు ఉపాధ్యాయుడు గెలిచి శ్రీనివాస్ యోగా, మెడిటేషన్ క్లాసులు నిర్వహించారు. కెరీర్ గైడెన్స్ మరియు నీతి కథలు చెప్పడం నిర్వహించారు. పట్టణానికి చెందిన విజయలక్ష్మి కంటి ఆసుపత్రికి చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ సాంబమూర్తి ఆధ్వర్యంలో బాలబాలికలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినారు. ఆస్పత్రి సిబ్బంది ఆలీ, ఖరార్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. విరామ సమయంలో బాల బాలికలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, జీవన్ కుమార్, ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, లైబ్రరీయన్ కే.జే.ఎస్ఎ.ల్ కుమారి పాల్గొన్నారు.

## కార్యం ఏదైనా కబురు అందితే అరక్షణమైన ఆగకుండా కార్యకర్త చెంత కు డా.చదలవాడ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 28 (ప్రజాపాలన ప్రతినిధి.): కార్యం ఏదైనా కబురు అందితే అరక్షణమైన ఆగకుండా కార్యకర్త చెంత కు డా.చదలవాడ. నరసరావుపేటలో డా.చదలవాడ అరవింద బాబు నియోజకవర్గ ఇన్-ఛార్జ్ అయిన నాటి నుండి వైద్య రంగాన్ని,రాజకీయ రంగాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రజలకు సేవ చేస్తున్నారు.ఎంత ముఖ్యమైన పనులు ఉన్నా కార్యకర్తలు శుభకార్యాలకు ఆహ్వానిస్తే తప్పకుండా హాజరై కార్యకర్తలకు ఆశీర్వచనాలు అందిస్తారు.కార్యం ఏదైనా కబురు అందితే అరక్షణమైన ఆగకుండా కార్యకర్తల చెంతకు చేరుకొని ఆశీర్వచనాలు అందిస్తారు.తన క్షేమం మరిచి రాత్రింబవళ్లు కార్యకర్తల సంక్షేమం కోసం డా.అరవింద బాబు కృషి చేస్తున్నారు.డా.అరవింద బాబు రాజకీయ నాయకుడు అవుతాడో లేదో తెలియదు కానీ మా మనసులు గెలుచుకొని ప్రజా నాయకుడు అయ్యాడని నరసరావుపేట ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఐరిష్ విధానం ద్వారా బియ్యం పంపిణీ చేసిన ప్రభు త్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మే28 ప్రజాపాలన ప్రతినిధి: నియో జకవర్గ వ్యాప్తంగా ఎండీయూ వాహనాల ద్వారా ఇం టింటికీ రేషన్ సరుకులు అందజేస్తున్న 64 రేషన్ వె హికల్స్ సిబ్బందికి ఆర్డిఓ రవీంద్ర బాబుతో కలిసి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ సభ్యులు సా మినేని ఉదయభాను ఐరిష్ పరికరాలను అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సౌ కర్యార్థం ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రే షన్ సరుకులు అందజేస్తున్నరని అయితే కొందరికి వే లిముద్రలు పడకపోవడంతో రేషన్ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి అధికారులు తీసుకురావడంతో ఐరిష్ పరికరాలను సి ద్ధంచేసి అందివ్వడం జరిగింది అని దీని ద్వారా వేలి ముద్ర పడకపోతే ఐరిష్ ద్వారా లేదా ఆధార్ ధ్రువీకర ణ ద్వారా రేషన్ సరుకులు ఇవ్వడానికి సులువుగా ఉంటుందని తెలిపారు.ఇంటింటికీ రేషన్ పంపిణీ వ్య వస్థలో వృద్ధులు, పిల్లల వేలిముద్రలు సరిగా పడని కారణంగా ఐరిష్ విధానం అమల్లోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లు నాగరాజు,వైకుంతరావు, మానస తదితరులు పా ల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు సిగ్గు లేకుండా ఎన్టీఆర్ విగ్రహాలకు పూలదండలు వేస్తున్నాడు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మే 28 (ప్రజా పాలన ప్రతినిధి): ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన చేతులతోనే సిగ్గు లేకుండా ఎన్టీఆర్ విగ్రహానికి, పూలమాల వేయటం, దండం పెట్టటం చంద్రబాబుకే చెల్లుతుందని నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల తో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2014 కు ముందు 600 పై చిలుకు హామీలతో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఒకటంటే ఒకటి అయినా అమలు చేశావా చంద్రబాబు.ఈ మహానాడులో నైనా ఎన్టీఆర్ పై సస్పెండిని ఎత్తేస్తూ ఆయన పై చెప్పులేసినందుకు క్షమాపణ కోరుతూ టిడిపి తీర్మానం చేయగలవా, సిగ్గు శరం లేని వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే అతనే చంద్రబాబు నాయుడు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఏనాడైనా ప్రజల కోసం ఆలోచించాడా. ఎన్టీఆర్ పై కపట ప్రేమ చూపుతూ మహానాడు వేదికపై ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఎన్టీఆర్ గురించి మాట్లాడుతున్నాడు అంటే ఇంకా ప్రజలు చంద్రబాబు మాటలు నమ్ముతారాని అనుకుంటున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం కొరకు పాటుపడే నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంతోమంది పిల్లలు విదేశాలకు వెళ్లి ఉద్యోగాలు సంపాదించుకొని స్థిరపడ్డారని ఆ ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దని అన్నారు . తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ గుర్తుకు రాలేదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ తెగ గుర్తుకు వస్తున్నాడని చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయం అన అన్నారు.

## ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానును మర్యాద పూర్వకంగా కలిసిన పులిచింతల ప్రాజెక్టు కంట్రోల్ ఆ పరేటర్స్



జగ్గయ్యపేట మే 28 ప్రజాపాలన ప్రతినిధి పులి చిం తల ప్రాజెక్టు కంట్రోల్ రూమ్ ఆపరేటర్స్ గా 24 మంది సిబ్బందినీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కృ షితో రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ లో చేర్చిన సందర్భం గా ఆదివారం ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు.




# చిరకాలం, కలకాలం మన మనస్సులో మిగిలిపోతారు: మెగాస్టార్ చిరంజీవి



స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా సినీ పరిశ్రమ కి చెందిన ప్రముఖులు, అభిమానులు ఆయనను స్మరించుకుంటున్నారు. ఈ మేరకు మెగాస్టార్ చిరంజీవి ఆయన శత జయంతి సందర్భంగా సోషల్ మీడియా వేదిక గా పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నూటికో కోటికో ఒక్కరు, వందేళ్లు కాదు, చిరకాలం, కలకాలం మన మనస్సులో మిగిలిపోతారు. చరిత్ర వారి గురించి భావితరాల కి గర్వంగా చెబుతుంది. అలాంటి కారణ జన్ముడు ఎన్టీఆర్. తెలుగు జాతి ఘనకీర్తి కి వన్నె తెచ్చిన శ్రీ నందమూరి తారక రామారావు గారితో నా అనుబంధం నాకెప్పుడూ చిరస్మరణీయం. రామారావు గారి శతజయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ అని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి చేసిన ట్వీట్ సోషల్ మీడియా లో వైరల్ గా మారుతోంది.

# "ఇండియన్ 2" పై కమల్ సాలిడ్ స్టేట్మెంట్!





లోకనాయకుడు కమల్ హాసన్ హీరోగా ప్రస్తుతం తన సెన్సేషనల్ దర్శకుడు శంకర్ తో భారీ పాన్ ఇండియా సినిమా "ఇండియన్ 2" చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ భారీ చిత్రం ఇండియన్ కి సీక్వెల్ గా వస్తుండగా శంకర్ అయితే ఈ సినిమాని నెక్స్ట్ లెవెల్లో ఇప్పుడు తెరకెక్కిస్తున్నారు. మరి ఈ సినిమా విషయంలో అవుట్ పుట్ చూసి కమల్ ఆల్రెడీ సూపర్ కాన్ఫిడెన్స్ గా ఉండగా లేటెస్ట్ గా అయితే దుబాయ్ లో తాను ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ లో ఇండియన్ 2 పై సాలిడ్ స్టేట్మెంట్ ని అందించడం ఆసక్తిగా మారింది. మరి మళ్ళీ సేనాపతి రోల్ ని ఇన్నేళ్ల తర్వాత అంతసేపు మళ్ళీ మేకప్ వేసుకొని చేస్తుండడం ఎలా ఉందని అడగ్గా ఈసారి మరింత స్ట్రాంగ్ గా ఉంటుంది. అందుకే శంకర్ సినిమా టైటిల్ లో కూడా ఓల్డర్ అండ్ వైజర్ అనే ట్యాగ్ పెట్టారు. ఇది ఒక్క సేనాపతికి మాత్రమే కాదు మా మొత్తం సినిమా టెక్నీషియన్స్ కి కూడా వర్తిస్తుంది అని సీక్వెల్ కి ఎప్పటికన్నా మరింత స్ట్రాంగ్ గా ఉన్నామని అయితే ఫైనల్ గా తన మాటలతో నమ్మకం వ్యక్తం చేశారు. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఎలా ఉంటుందో చూడాలి.

# తెలుగోడి ఆత్మ గౌరవంతో విశ్వక్ సేన్ ఫస్ట్ లుక్




యంగ్ హీరో విశ్వక్ సేన్ జెట్ స్పీడ్ తో తో సినిమాలు చేసుకుంటూ దూసుకుపోతున్నాడు. తనకి సెట్ అయ్యే కథలని ఎంపిక చేసుకుంటూ వరుసగా సినిమాలు చేస్తూ వస్తున్నాడు. ఇక విశ్వక్ సేన్ నుంచి వచ్చే కథలు అన్ని కూడా కంటెంట్ బేస్డ్ తో ప్రేక్షకులకి భాగా కనెక్ట్ అవుతున్నాయి. తాజాగా దాస్ కా దమ్కీ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చి బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు. హీరోగానే కాకుండా నిర్మాతగా దర్శకుడిగా ఈ మూవీ అతనికి మంచి గుర్తింపుని ఇచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ కుర్ర హీరో సితార ఎంటర్టైన్మెంట్స్ లో కృష్ణ చైతన్య దర్శకత్వంలో ఒక సినిమాకి కమిట్ అయిన సంగతి తెలిసిందే. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ ని తాజాగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా లాంచ్ చేశారు. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ లో కూడా జోహార్ ఎన్టీఆర్ తెలుగోడి ఆత్మగౌరవం అని రాసి దానికి బ్యాగ్రౌండ్ లో ఎన్టీఆర్ డ్రాయింగ్ కూడా ప్రెజెంట్ చేశారు. ఇందులో కంప్లీట్ మాస్ అవతార్ లో కనిపించడం విశేషం. దాంతో పాటు మేడలో దుర్గాదేవి లాకెట్ కూడా ఉంది. దీనిని బట్టి విశ్వక్ సేన్ రఫ్ క్యారెక్టర్ లోనే ఈ మూవీలో కనిపించబోతున్నాడని తెలుస్తోంది. గతంలో నితిన్ తో కృష్ణ చైతన్య పవర్ పేట అనే మూవీ చేయాలని అనుకున్నారు. విజయవాడ బ్యాక్ డ్రాప్ కంప్లీట్ మాస్ యాక్షన్ మూవీగా ఈ చిత్రం రెండు భాగాలుగా తీయాలని భావించారు. అది ఎందుకనో సెట్స్ పైకి వెళ్ళలేదు. ఇప్పుడు అదే స్టోరీని విశ్వక్ తో చేస్తున్నాడా అనే డౌట్ పోస్టర్ చూస్తూ ఉంటే వస్తోంది. ఏది ఏమైనా విశ్వక్ సేన్ ఇప్పటి వరకు మాస్ రోల్స్ చేసిన ఈ తరహా గెటప్ లుక్ లో ఏ చిత్రంలోను కనిపించలేదు. అలాగే అతని గత సినిమాలలో మేకోవర్ పరంగా స్టైలిష్ గానే ఉండేవాడు. అయితే మొదటిసారి కంప్లీట్ మాస్ అవతార్ లో దర్శనం ఇస్తున్నాడు. దీంతో ఈ సినిమాపై ఎక్స్ పెక్టేషన్స్ పెరుగుతున్నాయి. త్రివిక్రమ్ పర్యవేక్షణలోనే ఈ చిత్రం రెడీ అవుతూ ఉండటంతో కచ్చితంగా కొత్తదనం ఉంటుందని భావిస్తున్నారు.

# మూవీ మొఘల్ గా కీర్తినందుకున్న రాజమౌళి



ఫిలింమేకర్ డా.డి.రామానాయుడు ను మూవీ మొఘల్ అంటూ పరిశ్రమ కీర్తించింది. అతడి అజేయమైన సినీ ప్రయాణం ఎందరికో స్ఫూర్తి. నటుడిగా నిర్మాతగా దర్శకుడిగా రామానాయుడు విజయాలు సాధించారు. ఆయన తర్వాత మూవీ మొఘల్ బిరుదు ను అంకితమిస్తే అందుకు సిసలైన అర్హుడు ఎవరు? అన్న చర్చ భారతదేశంలో సాగుతోంది. ఎలాంటి సందేహం లేకుండా తెలుగు సినిమా కీర్తిపతాక ను వినువీధిలో విహరింపజేసిన రాజమౌళికే ఆ బిరుదు ను అంకితమివ్వాలని అభిమానులు చెబుతున్నారు. ఎందుకంటే ఆర్ఆర్ఆర్ (2022)తో బాహుబలి చిత్రాల స్మారక విజయాన్ని రాజమౌళి అనుసరించాడు. బాహుబలి-బాహుబలి 2- ఆర్.ఆర్.ఆర్ చిత్రాలతో అంతర్జాతీయ స్టార్ డమ్ ని రాజమౌళి అందుకున్నారు. 'నాటు నాటు...' గీతం సోషల్ మీడియాలో డ్యాన్స్ క్రేజ్ ను ప్రారంభించింది. హాలీవుడ్ మన రాజమౌళి ఫిల్మ్ మేకింగ్ సెన్స్ పై విస్మయం చెందింది. ఇటీవల రాజమౌళి పేరు పాన్-ఇండియా సినిమాకి పర్యాయపదంగా ఉంది. రాజమౌళి ఏదైనా ఒక సినిమా చేస్తున్నారు అంటే... దానికదే ఒక బ్రాండ్ గా మారిపోతోంది. రాజమౌళి నుంచి ప్రతి మూడు నుండి నాలుగు సంవత్సరాల కు ఒకసారి సినిమా వస్తుంది.. కానీ ఆయన సినిమా తీస్తున్నారు అంటే... నటీనటులు అతిథి పాత్రల కోసం రాజమౌళి వద్ద క్యూలో నిలబడతారు. అలియా భట్ -అజయ్ దేవగన్ అందుకు ఉదాహరణలు. ఇటీవల అమెరికన్ టాలెంట్ ఏజెన్సీ క్రియేటివ్ ఆర్టిస్ట్స్ ఏజెన్సీతో రాజమౌళి ఒక ఒప్పందం చేసుకున్నారు. దీంతో క్రాస్ ఓవర్ ఫిల్మ్ మేకర్ గా మారడానికి సిద్ధంగా ఉన్నాడు. జపాన్ వంటి దేశాల్లో నెట్ ఫ్లిక్స్ లో ఆర్ఆర్ఆర్ విజయం సాధించింది. ఇక్కడ హిందీ డబ్బింగ్ వెర్షన్ 2022లో అత్యధికంగా వీక్షించబడిన అంతర్జాతీయ టైటిల్ లలో ఒకటిగా నిలిచింది. ఇది రాజమౌళి ని గ్లోబల్ బ్రాండ్ గా మార్చింది. కామిక్ రిలీఫ్ 'అమర్ చిత్ర కథ' కామిక్స్ కాకుండా రాజమౌళికి విల్బర్ స్మిత్ నవలలు అంటే చాలా ఇష్టం. "నేను అతని పెద్దరికాన్ని ప్రేమిస్తాను. అతడి కథల్లో భావోద్వేగాలు భారీ స్థాయిలో ఉంటాయి" అని రాజమౌళి చెప్పారు. పరిశ్రమలో ఇద్దరు అగ్ర హీరోల ను కలపగలిగే సత్తా రాజమౌళికి మాత్రమే ఉంది. ఇద్దరు తెలుగు సూపర్ స్టార్ లను స్క్రీన్ స్పేస్ ను పంచుకోవడానికి ఒప్పించిన అసాధారణ దర్శకుడు రాజమౌళి. ఈగోల కు తావు లేకుండా ఇరువురిని వారి పాత్రల పరిధి మేర కు చూపించడంలో రాజమౌళి పనితనం ఆర్.ఆర్.ఆర్ తో బయటపడింది. మునుముందు ఇండియన్ సినిమా 'మూవీ మొఘల్'గా రాజమౌళి ఒక్కడే అర్హతను కలిగి ఉన్నాడు అనడంలో సందేహం లేదు.

# తెలుగులో ఆదిపురుష్ రికార్డు బిజినెస్



కెరీర్ ఆరంభం నుంచి తెలుగు సినిమాలకే పరిమితం అయినా.. ఈ మధ్య కాలంలో మాత్రం పాన్ ఇండియా స్టార్గా ఇండియా వ్యాప్తంగా తన రేంజ్ను చూపించుకుంటూ దూసుకెళ్తోన్నాడు యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్. అంతేకాదు ఇప్పుడు నేరుగా బాలీవుడ్లోనే 'ఆదిపురుష్' అనే సినిమాలో నటించాడు. ఓం రౌత్ తెరకెక్కించిన ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. రామాయణం నేపథ్యంతో రూపొందిన 'ఆదిపురుష్' మూవీని జూన్ 16వ తేదీన విడుదల చేస్తున్నారు. దీంతో ప్రమోషన్ కార్యక్రమాలను ఇప్పటికే మొదలు పెట్టేశారు. ఇలా టీజర్ ట్రైలర్తో పాటు పాటలను కూడా ఒక్కొక్కటిగా వదులుతున్నారు. వీటికి అన్ని వర్గాల వాళ్ల నుంచి భారీ స్పందన వస్తోంది. ఫలితంగా ఈ చిత్రంపై ఉన్న హైప్ అంతకంతకూ పెరుగుతూ వెళ్తోంది. 'ఆదిపురుష్' మూవీపై ఉన్న హైప్ కారణంగా ఈ చిత్రం థియేట్రికల్ నాన్ థియేట్రికల్ హక్కులకు ఓ రేంజ్లో పోటీ ఏర్పడింది. ముఖ్యంగా ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ను కూడా ఒక్కో ఏరియా భాషను బట్టి డీల్స్ క్లోజ్ చేసుకుంటూ వస్తున్నారు. ఇందులో భాగంగానే ఇప్పుడు ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు రాష్ట్రాల బిజినెస్ భారీ ధరకు అమ్మినట్లు ఓ న్యూస్ లీకైంది. ఎంతో మంది స్టార్లు కలిసి నటించిన 'ఆదిపురుష్' మూవీకి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఏరియాల హక్కులను ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సొంతం చేసుకుందట. ఇందుకోసం సదరు సంస్థ ఏకంగా రూ. 170 కోట్లు మొత్తాన్ని నిర్మాతలకు ఇచ్చినట్లు తెలిసింది ఇది ప్రభాస్ కెరీర్లోనే కాదు.. టాలీవుడ్లో రెండో అత్యధిక బిజినెస్గా రికార్డు క్రియేట్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక థియేట్రికల్ బిజినెస్ జరుపుకున్న చిత్రాల్లో ఆర్ఆర్ఆర్ మూవీ రూ. 191 కోట్లుతో మొదటి స్థానంలో ఉంది. ఇప్పుడు 'ఆదిపురుష్' దీని తర్వాతి స్థానానికి చేరుకుంది. ఇక ఈ మూవీకి బిజినెస్కు తగ్గట్లుగానే ఆంధ్రా తెలంగాణలో అత్యధిక థియేటర్లు కూడా దొరికే అవకాశం ఉంది. దీనికితోడు మంచి టాక్ వస్తే ఈ చిత్రం తక్కువ సమయంలోనే టార్గెట్ను చేరుతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# తెలుగు స్టేట్స్ లో రెండో రోజు అదరగొట్టిన "2018".!

మళయాళ టాలెంటెడ్ హీరో టొవినో థామస్ హీరోగా ఆకాశం నీ హద్దురా ఫేమ్ నటి అపర్ణ బాలమురళి సహా తదితర కీలక తారాగణం నటించిన లేటెస్ట్ చిత్రం "2018". మరి మళయాళ సినిమా దగ్గర సెన్సేషనల్ హిట్ అయ్యి రికార్డు వసూళు నమోదు చేస్తున్న ఈ చిత్రం లేటెస్ట్ గా తెలుగులో కూడా డబ్ అయ్యి రిలీజ్ కి వచ్చింది. మరి ఈ చిత్రం అయితే తెలుగులో మొదటి రోజే ఒక ఒక కోటికి పైగా గ్రాస్ తో అదరగొట్టగా రెండో రోజు అయితే ఊహించని విధంగా దాదాపు 70 పర్సెంట్ జంప్ ని బాక్సాఫీస్ దగ్గర తీసుకొని డే 2 కి 1.72 కోట్ల గ్రాస్ ని అందుకున్న ఈ చిత్రం మొత్తం రెండు రోజుల్లో అయితే 2.73 కోట్ల గ్రాస్ మార్క్ కి ఈ చిత్రం చేరుకుంది. దీనితో అయితే తెలుగు మూవీ లవర్స్ మరోసారి డబ్బింగ్ చిత్రాన్ని ఎంతగానో ఓన్ చేసుకున్నారని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి జూడే ఆంథోని జోసెఫ్ దర్శకత్వం వహించగా తెలుగులో గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ పై బన్నీ వారు రిలీజ్ చేశారు.




Ph: 7660027682
SNEHA MACS Ltd
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
Regd.No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 22 YEARS CELEBRATIONS
మీ డిపాజిట్ 7 సం.కే రెట్టింపు (DOUBLE)
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ల కు చదువుకు, పెళ్లి కోసం కానుకగా
5 సం.ల ఫిక్స్ డ్ డిపాజిట్ పై 12% వడ్డీ
గత 20 సం.లు గా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం
H.No.6-2-19/3/12, 3rd Floor,DOULAT PLAZA, LAKDIKAPOOL, HYDERABAD,TELANGANA - 500 004
Email: snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com